VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. A. 281

విశాలాంధ్ర

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

సంపుటి 19 సంచిక 124] విజయవాడ 23-7-1969 బుధవారం [6 పేజీలు 12 పై.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం చే
శెలవు ప్రకటన
మానవుడు చంద్రుని నెలిచిన సందర్భంగా
భోపాల్, జూలై 22
చంద్రునిపై అమెరికా వ్యోమగాములు దిగిన సందర్భాన్ని పురస్కరించుకొని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నేడు శెలవు దినం ప్రకటించింది.

'స్టే' ఉత్తర్వుబ్యాంకులపై ప్రభుత్వయాజమాన్యానికి భంగంకాదు

రాజ్యసభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్పష్టీకరణ: మాజీ డైరెక్టర్ల రద్దు

ప్రజల, డిపాజిటర్ల ప్రయోజనాలకు భిన్నమైన చర్యలనివారించుకుంటిజర్వుబ్యాంకు ప్రత్యేకజాగ్రత్తగైకొంటుందనిహామీ

న్యూఢిల్లీ, జూలై 22

బ్యాంకుల జాతీయకరణ ఆర్డినెన్సులోని అత్యవసర నిబంధనలకు సుప్రీంకోర్టు 'స్టే' ఉత్తర్వు భంగం కలిగించదని ప్రధాని శ్రీమతిఇందిరాగాంధీ నేడురాజ్యసభలో ప్రకటించారు. జాతీయం చేయబడిన బ్యాంకులపై ప్రభుత్వ యాజమాన్యమే కొనసాగుతుందని వివరించారు.

జాతీయం చేయబడిన బ్యాంకుల గత బోర్డు ఆఫ్ డైరెక్టర్లు రద్దు అయ్యే వుంటారని ఆమె స్పష్టీకరించారు.

బ్యాంకులు మామూలుగా పనిచేయడానికి సుప్రీంకోర్టు ఉత్తర్వు భంగం కలిగించదని ఆమె తెలిపారు.

ప్రజల ప్రయోజనాలు, డిపాజిటర్ల ప్రయోజనాలకు విరుద్ధంగా ఎటువంటి పని జరుగకుండా రిజర్వుబ్యాంకు ప్రత్యేక జాగ్రత్త తీసుకుంటుందని శ్రీమతి గాంధి చెప్పారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వు తీర్పుకింది మూడు విషయాలను వ్రాస్తూ వివరించారని తెలిపారు.

(1) భారతప్రభుత్వం సలహా దారుల బోర్డును నియమించరాదు

(2) బ్యాంకుల చైర్మన్లు బోర్డుచైర్మన్ లను భారతప్రభుత్వం తొలగించరాదు

(3) బ్యాంకింగ్ చట్టాల నిబంధనలకు విరుద్ధమైన ఎటువంటి అదేశాన్ని భారత ప్రభుత్వం ఇవ్వరాదు.

ప్రధానమంత్రి ప్రకటన పూర్తిపాఠం ఇలా వుంది

"కొన్ని రిట్ పిటిషన్ల పరిశీలనలో నేడు సుప్రీంకోర్టు బ్యాంకింగు కంపెనీల (స్వాధీనం, సంస్థలదరిలి ఆర్డినెన్సు 1969 విషయంలో ఒక ఉత్తర్వు చేసింది

ఆ ఉత్తర్వులోని అంశాలు జరుపవలసిన భాగం ఇలా వుంది:

ఈ క్రింది మూడు విషయములలో మాత్రమే తాత్కాలిక "స్టే"

1. (ఈ పిటిషన్లను విచారించి తీర్పు ఇచ్చేంతవరకు) భారత ప్రభుత్వం సలహా దారుల బోర్డును నియమించరాదు

2. వివిధ బ్యాంకుల చైర్మన్లను భారత ప్రభుత్వం తొలగించరాదు.

3 బ్యాంకింగ్ చట్టాల నిబంధనలకు విరుద్ధమైన అదేశాలు నేటికీ భారత ప్రభుత్వం ఇవ్వరాదు

బ్యాంకుల జాతీయకరణ ఆర్డినెన్సులోని అత్యవసర నిబంధన లేటికీ భంగం కలుగదని ప్రభుత్వానికి సంతోషం యివ్వనిదిగి, అందువలన బ్యాంకుల స్వాధీనం, ఆ కొత్త బ్యాంకులకు సంబంధించిన సంస్థల బదిలీ, ప్రతి బ్యాంకులోని పెట్టుబడి కేంద్ర ప్రభుత్వానికి కేటాయించడానికి భంగం కలుగదు. బ్యాంకులపై యజమాన్యం కేంద్ర ప్రభుత్వానికి దఖలైవుండటమే కొనసాగుతుంది.

పాతబోర్డు ఆఫ్ డైరెక్టర్లు రద్దు అయ్యే వుంటాయి.

బ్యాంకులు మామూలుగా పనిచేయడానికి సుప్రీంకోర్టు ఉత్తర్వు భంగం కలిగించదు.

(పూర్తి పాఠం ఇంకా పూర్తిగా అందలేదు. సం॥)

ఆర్డినెన్స్ అమలుపై ఆంక్షలు: సుప్రీంకోర్టుఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 22

బ్యాంకుల జాతీయకరణ ఆర్డినెన్సు రాజ్యాంగ రీత్యా చెల్లదని దాఖలు చేయబడిన రెండు రిట్‌పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు అనుమతించింది.

ఆర్డినెన్స్‌ను అమలుపై కొన్ని ఆంక్షలు విధిస్తూ సుప్రీం కోర్టు తాత్కాలిక స్టే మంజూరు చేసింది.

ఏ విధమైన కొత్త సలహాదారుల బోర్డులను నియమించరాదనీ, ప్రస్తుతం వున్న చైర్‌మెన్‌ను మార్చరాదనీ కేంద్ర ప్రభుత్వాన్ని అదేశించింది.

రిట్ పిటిషన్లను అనుమతిస్తూ, విచారణను ఆగస్టు11కు వాయిదావేసింది పైరిట్ దరఖాస్తులు స్వతంత్రపార్టీ నాయకులు శ్రీఆర్.సి. కూపర్ (కొన్ని బ్యాంకులకు డైరెక్టరు), శ్రీ మీనూ మసానీ (పార్లమెంటులో స్వతంత్రపార్టీ ఉపనాయకురాలు), శ్రీ బంకర్ రామ్ మనోహర్ (జ. పం ఎం. పి.) దాఖలు చేశారు.

ఎనిమిదిమంది న్యాయమూర్తులతో కూడిన స్పెషల్‌బెంచ్ స్టే ఉత్తర్వులను జారీచేసింది.

1968 బ్యాంకింగ్ కంపెనీల సవరణ చట్టంలోని నిబంధనలకు వ్యతిరేకంగా అదేశాలు యివ్వరాదని కూడా తెలియజేసింది.

స్పెషల్ బెంచికి శ్రీ జె సి. షా అధ్యక్షత వహించారు

ప్రభుత్వం అమోదించిన వాస్తవ విషయాల ప్రాతిపదికపైనకూడా రాజ్యాంగ సూత్రం 123 క్రింద రాష్ట్రపతి ఆర్డినెన్సు జారీచెయ్యవలసిన పరిస్థితి లేదని పిటిషనర్ల తరపున శ్రీ యస్. పాల్కీవాలా తెలియజేశారు.

పార్లమెంటు సమావేశం 48 గంటలలోనే జరుగనున్న దృష్ట్యా, ప్రభుత్వం ప్రత్యామ్నాయ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వుండాల్సిందనీ, కాని మనూలు నిబంధనలను కూడా పక్కకు నెట్టి, హడావిడిగా ఆర్డినెన్సును అనుమతించడం జరిగిందనీ అన్నాడు.

ప్రస్తుతం చట్టం మేరకు బ్యాంకులలోని ప్రతి ఒక్క ఆస్తి, లావాదేవీ, పెట్టుబడి డిపాజిటు రిజర్వుబ్యాంకు ప్రత్యక్ష అజమాయిషీ క్రిందికి తీసుకురాబడినట్లు అయిన అన్నారు.

శ్రీ గోపాలన్ పిటిషన్

పార్లమెంటు సభ్యుల హక్కుల విషయంలో మసానీ, మహారాలు చేసిన వక్రభాష్యాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు అవకాశం యివ్వవలసిందిగా మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ ఎ.కె. గోపాలన్ శ్రీమతి సుశీలా గోపాలన్ సుప్రీం కోర్టులో దరఖాస్తు పెట్టారు.

ఈ విషయంలో బ్యాంకు ఉద్యోగులకు

మిగతా 5 వ పేజీలో

ఆర్డినెన్స్ పానేచట్టం

రాజ్యసభలో భూపేష్ ప్రభృతుల డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 22

బ్యాంకుల జాతీయంపై సుప్రీంకోర్టు యిచ్చిన తాత్కాలిక స్టే వెంటనే ప్రభుత్వం ప్రకటన చేయాలని నేడు రాజ్యసభలో డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌సభ్యులు శ్రీ కాలూరాయ్, స్వతంత్రపార్టీ సభ్యులు లొడ్‌నాథ్‌మిశ్రాలు సుప్రీంకోర్టు స్టేని సమర్థించి తెచ్చారు.

కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా, మార్క్సిస్టు సభ్యుడు శ్రీ ఎ. డి. నంబూరి మాట్లాడుతూ ఆర్డినెన్సు వెంటనే చట్టం కావాలని డిమాండ్ చేశారు.

సుప్రీం కోర్టు కొన్నింటిని కొట్టివేసినా మనం మళ్లీ అవసరమైన సవరణలు చేయవచ్చు. మనం తీసుకొన్న సత్రము తర్వాత విడదాడినట్లు," అని వారు తెలిపారు.

క్రూడ్ ఆయిల్ ధరల తగ్గింపుకై ప్రభుత్వం ఒత్తిడి

న్యూఢిల్లీ, జూలై 22

మధ్య ప్రాచ్య దేశాల క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గింపు కనుగుణ్యంగా దిగుమతి చేసుకునే క్రూడ్ ధరలు తగ్గించాలని భారత ప్రభుత్వం సూనెకంపెనీలపై ఒత్తిడిచేయడం జరుగుతూనే వుంటుందని శ్రీ ఎ. పి. జమీల్, శ్రీమతిమంగళదేవితల్వార్‌లకు పెట్రోలియం కెమికల్స్ సహాయ మంత్రి శ్రీ అర్. దావన్ నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

రిఫైనరీ ఒప్పందం ప్రకారం విదేశీసూనె కంపెనీలు తమ స్వంత నిధులనుండి క్రూడ్ సూనెను దిగుమతి చేసుకొంటాయి'

మధ్య ప్రాచ్య దేశాల క్రూడ్ ఆయిల్ ధరలు క్రమేపీ ఎడిపోతున్నదృష్ట్యా విదేశీ మారక ద్రవ్యం వినియోగం తగ్గిపోవడం పెరిగిపోతున్నదృష్ట్యా 1969 జూన్ నుండి భారత ప్రభుత్వం సూనె కంపెనీల కిచ్చే విదేశీ మారకద్రవ్యం కేటాయింపులు 7½ శాతం తగ్గించింది.

మరాఠీ అభ్యర్థిగా పోటీకి కరుణానిధి నిరాకరణ

న్యూఢిల్లీ, జూలై 21

రాష్ట్రపతి ఎన్నికలో తమ అభ్యర్థిగా వుండవలసిందిగా, కొన్ని పక్షాలు చేసిన ప్రతిపాదనకు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు నిరాకరించారు.

కరుణానిధితో నేడు కొందరు ప్రతిపక్ష నాయకులు జరిపిన ఇష్టాగోష్ఠి సందర్భంగా, మూడవ అభ్యర్థిగా కరుణానిధి నిలబడడం మంచిదని సూచన ప్రాయంగా తెలిపారు.

ప్రాంతీయ కమిటీకి విస్తృత అధికారాలు

కేంద్ర హోంమంత్రికి ముఖ్యమంత్రి అభ్యర్థన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 22

తెలంగాణా ప్రాంతీయ కమిటీకి విస్తృత అధికారాలను యివ్వవలసిందిగా కోరుతూ తాను కేంద్ర హోం మంత్రికి వర్తమానం పంపనున్నానని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడిక్కడ చెప్పారు.

గత కొంది రోజులలో వివిధ అత్యవసర కార్యక్రమాల వలన ఢిల్లీలో ఈ విషయాన్ని హోంమంత్రి దావన్‌తో మాట్లాడలేకపోయానని ఆయన చెప్పారు.

ఢిల్లీలో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాని హాజరై నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చిన తదుపరి పత్రికలవారితో మాట్లాడుతూ, తెలంగాణా ప్రాంతం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తాను, తన సహచరులు అత్యవసర ప్రాతిపదికపైన, చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో తాము కల్పించిన 3200 ఉద్యోగాలలో 2300కు పైగా భర్తీ అయినాయని. మిగతా 700 త్వరలో భర్తీ చేయ బడతాయన్నారు.

వివిధ దర్యాప్తు తీసుకోబడుతున్నవన్నారు. గెజిటెడ్, నాన్‌గజిటెడ్ ఉద్యోగాల సమన్వయీకరణను సంబంధించిన అనేక కేసులకు ఇప్పుడే తుదిరూపం యివ్వబడిందని మిగతావాటికి త్వరలో తుదిరూపు యివ్వబడుతుందన్నారు.

బ్యాంకుల జాతీయకరణ

బ్యాంకుల జాతీయకరణను గురించి మాట్లాడుతూ, అది ప్రతి ఒక్కరూ హర్షించదగిన చర్య అని శ్రీ రెడ్డి చెప్పారు. పెట్టుబడుల విధానాన్ని రూపొందించడానికి కొన్ని చర్యలు తీసుకోవలసి వున్నదని, ఆ విధానం ద్వారా వ్యవసాయరంగం, ఆర్థిక వ్యవస్థ, పరిశ్రమలు సహాయం పొందుతాయేమో చూడవలసి వుందన్నారు.

బ్యాంకుల జాతీయకరణ చెయబడనున్న ప్రధాన సమస్య ఇదేనని అన్నారు. బలహీన, వెనుకబడిన రాష్ట్రాలకు పెద్దపీటతో సహాయం చేసే రీతిగా విధానాన్ని రూపొందించాలని చెప్పారు.

మంత్రుల శాఖలు ప్రకటన

కొత్త మంత్రులు తమ శాఖలేమిటో తెలుసుకోవాలని కుతూహలంగా వున్నారని ఒక విలేకరి ముఖ్యమంత్రి దృష్టికి తేగా ఆయన నవ్వుతూ మంత్రులు తమ శాఖల గురించిగాక రాష్ట్రానికి, ప్రజలకు ఏదో కొంత చేయాలని కుతూహలంగా వున్నారని చెప్పారు.

కొత్త మంత్రుల శాఖలను రేపు మధ్యాహ్నం ప్రకటిస్తానని చెప్పారు.

నిర్ణీత ప్రదేశంలో దిగిన లూనా-15

కార్యక్రమం విజయవంతంగా ముగించుకొన్నదనిటాస్‌వెల్లడి

మాస్కో, జూలై 21

చంద్రుని ఉపరితలంపై చేరుకున్న లూనా - 15 తన కార్యక్రమాన్ని పూర్తి చేసిందని సోవియట్ యూనియన్ ప్రకటించింది.

అంతరిక్ష యాత్రికులులేని లూనా-15 భూమికి తిరిగివస్తుందనే పుకార్లు అన్ని అధికార ప్రకటనతో నిలిచిపోయాయి.

కృత్రిమ ఉపగ్రహం మారిగా చంద్రుని చుట్టు తిరిగిన లూనా-15, చంద్రఉపరితలాన్ని చేరుకొన్నదని సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది. లూనా-15 అనుకున్న ప్రాంతంలోనే దిగిందని టాస్ తెలియచేసింది.

లూనా-15 ప్రయోగించిన 96 గంటలనుండి ఉపగ్రహపు పూర్తి ఉపకరణాలన్నీ విరిచి పోయాయి

చంద్ర ఉపరితలం నుండి లూనా-15 పట్టి తీయగల ఫోటోలు పంపిన దేశాల వార్తాసంస్థలకు అంతరిక్ష విషయాల నిపుణులు లూనా 15 ప్రయోగం విజయవంతం

(మిగతా 5 వ పేజీలో)

సంజీవరెడ్డి తరపున ప్రధానివే నామినేషన్

న్యూఢిల్లీ, జూలై 22

రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు పార్టీ అభ్యర్థి సంజీవరెడ్డి తరపున ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఆంధ్రనాథ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌లు దాఖలు చేశారు.

నామినేషన్లను రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, యంగోటర్కా శ్రీ చంద్రశేఖర్ యాదవ్‌లు బలపరిచారు

ఈరోజు మహారాష్ట్రకు చెందిన రాజ్యసభ్యుడు శ్రీ ఎ. వి. వ్యాస్‌మూడా నామినేషన్ చేశారు.

జైత్రయాత్ర ముగించుకొని అపోలో తిరుగు ప్రయాణం

హోస్టన్, జూలై 22

చంద్రలోకయాత్రను ముగించుకున్న అమెరికా అంతరిక్ష యాత్రికులు నేడు భువికి తిరుగుప్రయాణాన్ని ప్రారంభించారు.

భూమిమీదకు వచ్చేందుకు వీలుగా చంద్రకక్ష్యలో పరిభ్రమిస్తున్న మాతృనౌకలోని ప్రధాన రాకెట్‌ను అంతరిక్ష యాత్రికులు అంతకుముందు విజయవంతంగా ప్రేల్చారు.

అంతకు ముందు చంద్రశకటం నుండి చంద్రునిపై కాలుమోపిన ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు మాతృ నౌకలోకి చేరుకున్న అనంతరం మాతృ నౌకను చంద్రశకటం నుండి వేరుచేశారు

అపోలో-11 యాత్రికులు విజయానికి చిహ్నంగా చంద్రశకటం చంద్రకక్ష్యలోనే పరిభ్రమిస్తూ వుంటుంది.

మాతృ నౌక చంద్రుని అవతలి వైపుగా పరిభ్రమిస్తున్న సందర్భంగా రాకెట్ ను ప్రయోగించారు

వ్యోమగాములు భూమికి చేరుకునేందుకు 2,4000 మైళ్ల ప్రయాణం చేయవలసి వుంటుంది. అంతరిక్ష యాత్రికులు గురుత్వాకర్షణ సహాయం పొందేందుకు 'హీట్ షీల్డ్'తో భూమివైపు గంటకు 1 604 కిలోమీటర్ల దూరంలో దిగుతారు.

"మేము తిరిగి ఇంటికి వస్తున్నాం" అని మాతృనౌక నుండి అంతరిక్ష యాత్రికులు భూమిమీదనున్న కంట్రోలుకు తెలియచేశారు. మాకు అవసరమయిన ఏర్పాట్లన్ని చేసి వుండండని కార్లస్ తెలియచేశారు.

భూమివైపు తిరిగి మాతృ నౌక కొలంబియాను మరల్చేందుకు ప్రత్యేక రాకెట్ దాదాపు 2 నిమిషాలపాటు పారింది.

చంద్ర గ్రహ ఆకర్షణ శక్తి నుండి విడివడిమాతృనౌక కొలంబియా భూ ఆకర్షణ శక్తివైపు పయనమవ్వాల్సి వచ్చింది. భూమికితిరిగి వచ్చేందుకు క్లిష్టమయినదశలో ప్రధానమైన రాకెట్ ప్రేల్చటం ఒకటి. ఈ అడ్డంకి కూడా తొలగిపోవటంతో వారు భూమిమీదకు సురక్షితంగా చేరుకోగలరని భావిస్తున్నారు.

అపోలో-11 మాతృనౌకలో వున్న తమ సహచరుడు మైకెల్ కోలిన్స్‌ను చంద్రునిపై పాదం మోపిన ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్‌లు కలుసుకుని భూలోకానికి తిరుగు ప్రయాణం ప్రారంభించారు

చంద్రునికి 100 కిలోమీటర్ల దూరంగా చంద్రకక్ష్యలో తిరుగుతున్న అపోలో-11 మాతృనౌక "కొలంబియా"తో చంద్రశకటం "ఈగిల్"నేటి తెల్లవారుజామున 3.05 నిమిషాలకు అనుసంధానం గావించబడింది. ప్రస్తుతం ఇంద్రుని కక్ష్యలో పరిభ్రమిస్తున్న అపోలో-11 ను భూమివైపుకు మరలించే

మిగతా 5 వ పేజీలో

అపోలో తిరుగు కార్యక్రమం

హోస్టన్, జూలై 21

అపోలో చంద్రునుండి తిరుగు ప్రయాణంచేసే వివరాలు భారతీయ కాలమాన ప్రకారం ఈ క్రింద యివ్వబడ్డాయి.

సోమవారం రాత్రి 11.21 గంటలకు చంద్రమండలం నుండి ప్రయాణం.

12.19 గంటలకు కమాండ్ నౌకతో అనుసంధానంచేసేందుకు చంద్ర శకటం కక్ష్యలో ప్రవేశించుట.

మంగళవారం ఉదయం 2.41 గంటలకు మాతృనౌకతో అనుసంధానం.

మంగళవారం రాత్రి 10.23 గంటలకు కమాండ్‌నౌక ప్రధాన యింజను ప్రేరణతో చంద్రుని గురుత్వాకర్షణ నుండి బయటపడి భూమండలం దిశగా ప్రయాణిస్తుంది.

శిశువుకు అపోలో నామధేయం

బెల్గ్రేడ్, జూలై 21

సోమవారం ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై కాలూనిన సమయంలో బెల్గ్రేడ్‌లో ఒక గృహంలో చంద్రుడు ఉద్భవించాడు.

6 పౌండ్ల బరువుగల ఆ శిశువుకు 'అపోలో' అని పేరు పెట్టారు.

అపోలో యాత్రికులకు కొనిగిం సందేశం

మాస్కో, జూలై 22

సోవియట్ ప్రధాని అలెక్సికొసిగిన్, అపోలో-11 అంతరిక్ష యాత్రికులకు అభినందనలు తెలియచేశారు.

ప్రస్తుతం సోవియట్ యూనియన్‌లో నిర్వహిస్తున్న అమెరికా మాజీ ఉపాధ్యక్షులు హ్యూబర్ట్‌హంఫ్రీ నేడు సోవియట్ ప్రధానిని క్రెమ్లిన్ తనకంలో కలుసుకున్నారు.

సోవియట్ ప్రధాని అపోలో విజయానికి అభినందనలు తెలియచేశారని హంఫ్రీ తెలియజేశారు. అంతేకాకుండా సోవియట్ యూనియన్ అమెరికాతో కలసి విచేయాలనివ వాంఛిస్తున్నదని అమెరికా అధ్యక్షుడికి, అమెరికా ప్రజలకు తెలియచేసి వలసిందిగా కొసిగిన్ కోరారని హంఫ్రీ తెలియచేశారు.

సోమగాములకు భారత ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, జూలై 21

చంద్రునిపై దిగిన అమెరికా సోమగాములకు ప్రధాని ఇందిరాగాంధీ అభినందిస్తూ విన్న సందేశం పంపినారు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్‌కు ఆమె ఒక సందేశం పంపిస్తూ అమెరికా దాని వ్యోమగాములు సాధించిన చారిత్రక విజయాన్ని పార్లమెంటులోని అన్ని పార్టీల సభ్యులు అభినందించారని తెలిపారు.

ఉస్మానియా ఉద్యోగుల సమ్మె విరమణ

హైదరాబాదు జూలై 22

ప్రత్యేక తెలంగాణా నినాదంతో ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్. జి. ఓలు 35 రోజుల క్రితం ప్రారంభించిన సమ్మెను నేడు వాయిదా వేసుకున్నారు.

ఉద్యోగులు రేపు పనులకు హాజరవుతారు.

అంతకుముందు పాలనా విభాగం భవనాల ముందు వైస్ ఛాన్సలర్ శ్రీ రామారావు సత్యనారాయణ ఉద్యోగులనుద్దేశించి మాట్లాడుతూ, పనులలో చేరవలసిందిగా వారిని కోరారు.

రాష్ట్రంలో వరద సహాయ కార్యక్రమాలకు రు. 15.60 కోట్లు కేంద్రం మంజూరు

రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 22

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల సంభవించిన తుపాను వీధత్వానికి గురైన ప్రాంతాలలో పర్యటించిన కేంద్ర పరిశీలక బృంద నివేదికను మేరకు కేంద్ర ప్రభుత్వం రు. 15 60 కోట్ల వరకు తుపాను బాధితుల సహాయం,పునరావాస కార్యక్రమాలనిమిత్తం సహాయం యిచ్చేందుకు అమోదించింది.

నేడు రాజ్యసభలో ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ్ సహాయంపై సమాధారం తెలిపారు. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వానికి రు. 3 50 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

సహాయ కార్యక్రమాల అభివృద్ధిని గురించి రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిన తర్వాత, డబ్బుల రూపంలో పైన పేర్కొన్న పరిమితి మేరకు సహాయం చేయబడుతుందని ఆయన తెలిపారు.

లోకసభ స్పీకరు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థులు

న్యూఢిల్లీ, జూలై 22

లోకసభ స్పీకరు స్థానానికి కాంగ్రెసు తరపున రాజీయులు గుడిపాటి యాదయ్యసింగ్‌ధిల్లాన్ ఆర్. కె. ఖండూలీలేక్లు దాఖలు చేస్తున్నాయి. రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేయబడుతున్న దృష్ట్యా, శ్రీ సంజీవరెడ్డి స్పీకర్ పదవికి రాజీనామా యివ్వడం విషయం పార్టీలకు విదితమే.

(యు.ఎన్.ఐ.)



మందుల ధరలపై దర్యాప్తు: రాజ్యసభలో పలువురి డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 22

వివిధ కంపెనీలు తయారుచేసే మందుల ఖరీదులు ఎలా వున్నాయో తెలుసుకునేందుకు, అలాంటి కంపెనీలు అధిక ధరలకు వాటి ఉత్పత్తులను అమ్ముతున్నాయో లేదో తెలుసుకునేందుకు ఒక దర్యాప్తు కమిటీని ఏర్పాటుచేయాలని రాజ్యసభలోని కొంత మంది కాంగ్రెస్ సభ్యులు నేడు డిమాండ్ చేశారు.

కంట్రోలు విధానాల క్రింద మందుల ధరలు ప్రభుత్వం స్థిరీకరించిందని వాటిని మందుల కంట్రోలరు అమలు చేయడానికి ప్రయత్నించారని పెట్రోలియం, రసాయనాల స్టేట్ మంత్రి శ్రీ డి. ఆర్. చావన్ యిచ్చిన సమాధానం సభ్యులకు సంతృప్తి కలిగించ లేదు.

యాంటీబయాటిక్సు లాన్' క్రింద అమెరికా ప్రభుత్వం 3 అమెరికా పరిశ్రమలపై తీసుకున్న చర్యలను గుర్తుచేస్తూ శ్రీ ఎ. జి. కులకర్ణి, శ్రీ కృష్ణకాంత్ ఈ కంపెనీలు భారత సహాయంకొరకు చేసే అమ్మకం చర్యలు దేశంలోని ప్రజా అవసరాలకు హానికరమేమో చూడాలని కోరారు.

ఈ మూడు కంపెనీలలో 2 కంపెనీలు మందులు ఉత్పత్తిచేసే చాలా కాలంనుండి అమ్ముకుంటున్నప్పటికీ వాటిపై ఎలాంటి ఆరోపణలు రాలేదని శ్రీ చావన్ చెప్పారు.

పెట్రా పైక్లిన్'నాళిక ఖరీదు 22 పైసలు కాగా అమ్మకపు ధర అంతకు అరు రెట్లున్నదని శ్రీ కృష్ణకాంత్ చెప్పారు.

మందులు తయారుచేసే అన్ని కంపెనీలపై దర్యాప్తు అవసరమని ఆయన అన్నారు.

తన మంత్రిత్వశాఖ మందుల ఉత్పత్తికి పరిమితమైనప్పటికీ అమెరికా సంస్థల నిర్బంధను పరిశీలించిన పిదప భారత ప్రభుత్వం వాషింగ్టన్‌లోని భారత కార్యాలయంలోను, భారత సహాయ సంస్థలతోనూ సంబంధాలు పెట్టుకున్నదని పెట్రో, రసాయనాల మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ చెప్పారు.

విదేశ మందుల ఉత్పత్తి రాయలు ఎంత మందుల మోతాదును దిగుబడి చేస్తున్నారో భారత ప్రభుత్వం సమాచారం సేకరిస్తున్నదని ఆరోపణలు యథార్థమైతే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు న్యాయమంత్రిత్వ శాఖతో చర్చిస్తున్నట్లు మంత్రి చెప్పారు.

రైల్వే ప్రమాదాల న్యాయ విచారణకు మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, జూలై 21

వారణాసి, ఖరగ్‌పూర్‌లలో ఇటీవల జరిగిన రెండు పెద్ద రైల్వే ప్రమాదాలపై న్యాయ విచారణ జరిపించాలనే డిమాండ్‌ను నేడు రాజ్యసభలో రైల్వేల స్టేట్ మంత్రి శ్రీ పరిమళ ఘోష్ తిరస్కరించారు.

ఈ కోర్కెను కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించాయి. కలకత్తా అడిషనల్ రైల్వే భద్రత కమిషనర్ మొదలు ప్రమాదాలపై విచారణలు జరిగిందని తెలిపారు. రెండవ ప్రమాదంపై కూడా ఆయనపర్యాప్త జరుపుతున్నారని మంత్రి చెప్పారు.

శ్రీ రామసుభగ్ సింగ్, శ్రీ పరిమళ ఘోష్ లిద్దరూ రాజీనామా చేయాలని రాజ్యసభ. లోక్‌సభలోని అనేకమంది ప్రతిపక్షసభ్యులు డిమాండ్ చేశారు.

ఈ సమస్యపై చర్చ జరగాలని వారు కోరారు.

వారణాసి, ఖరగ్‌పూర్‌లలో జరిగిన రైలు ప్రమాదాలపై రైల్వేమంత్రి డాక్టర్ రాం సుభగ్ సింగ్‌తో లోక్‌సభలో ఒక ప్రకటన చేయించిన పిదప ప్రతిపక్షాలకు దక్కింది. వారంతా మంత్రి రాజీనామా చేయాలని కోపోద్రిక్తతతో కోరారు.

వాయిదా తీర్మానాలను అనుమతించకుండా మంత్రి ప్రకటనను అనుమతించినందుకు ప్రతిపక్ష సభ్యులు డిప్యూటీ స్పీకరుతో ఘర్షణకు దిగారు.

ఉన్నట్లు. పెకలొబ్బలతో 20 నిమిషాలు గడచిన పిదప డిప్యూటీ స్పీకరు జోక్యం చేసుకుని ప్రతిపక్షాల నాయకులతో సంప్రదించిన మీదట తన నిర్ణయాన్ని పునరాలోచిస్తానని చెప్పారు.

అంతవరకు సభ్యులకు మంత్రి ప్రకటన వంపబడుతుంది.

రైల్వేల ప్రమాదాలకు నిర్బంధకవిచారణ ఏర్పాటుచేయాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగా సూచించారు. ఆర్థికశాఖను లాగుకున్నట్లుగా రైల్వేశాఖను కూడా ప్రధానమంత్రియే నిర్వహించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ జె. యం. విశ్వనాథ్ చెప్పారు.

భారత భూభాగంలో పాకిస్తాన్ రోడ్డు నిర్మాణం

లోక్‌సభలో దినేష్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 22

ఉత్తర కాశ్మీర్‌లో అక్రమంగా పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రాంతంలో 12వేల మంది చైనీయులు సాయంతో పాకిస్తాన్ రోడ్డు నిర్మిస్తున్నదని విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ రోడ్డు వల్ల 300 మైళ్ళదూరం కలవస్తుంది. సీనకియాంగ్, టిబెట్‌ల మధ్య దూరం 500 మైళ్ళ కాగా యీ రోడ్డు దాన్ని 200 మైళ్ళకు తగ్గిస్తుంది.

ఈ క్రొత్త రోడ్డు నిర్మాణం వల్ల సైనిక ప్రాధాన్యత కలిగివుంది అని ఆయన అన్నారు.

శ్రీ కె. ఎస్. గుప్తా ప్రశ్నకు సమాధానంగా మంత్రి పై విషయం చెప్పారు. యీ రోడ్డు నిర్మాణం వల్ల ఆక్రమిత భారత భూభాగంలో 70 మైళ్ళ కలిసి వస్తుందని పరోక్ష ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

యీ రోడ్డు నిర్మాణంపై చైనాకు నిరసన తెల్పేవిధంగా తీసుకొంటామన్నారు. ఆ చర్య లేమిటో తెలుపగలరా అని శ్రీ కె. ఎస్. గుప్తా ప్రశ్నించారు.

తాము తీసుకునే చర్యలను తెలుపలేమని శ్రీ సింగ్ చెప్పారు.

అంతకుముందు శ్రీ ఇంద్రజిత్‌గుప్తా తెల్పిన సామాన్య తీర్మానానికి మంత్రి జవాబు చెబుతూ పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తర కాశ్మీర్‌లోని మోహ్‌ఫాన్ నుండి కార్జాల్ - సీంకియాంగ్ సరిహద్దుగల కొంతెరాబ్ కనుమ మీదుగా రోడ్డు నిర్మిస్తున్నట్లు భారత ప్రభుత్వానికి సమాచారం అందించిన చెప్పారు. యీరోడ్డు చైనాలోని సింకియాంగ్ రోడ్డుకు అనుసంధానం అవుతుంది. ఇందువల్ల వాయువ్య కాశ్మీర్‌లోని చైనా ఆక్రమిత ప్రాంతానికి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిట్ ప్రాంతానికి రోడ్డు రహదారి వుంటుంది.

భారత భూభాగంలో పాకిస్తాన్, చైనాలు సైనిక రోడ్లను నిర్మించడంవల్ల భారత ప్రభుత్వం తీవ్రనిరసనను తెలిపిందని ఆయన చెప్పారు. ఈ రోడ్డు నిర్మాణం కొంతకాలి విభాగపు ప్రాంతీయ కర్మాగారాలకు దారి తీస్తుందని తాము తెలిపినట్లు ఆయన తెలిపారు. పాక్ రోడ్డు నిర్మాణానికి చైనా సాయం చేయడం కాశ్మీర్‌పై పాకిస్తాన్ కోరికలపై చైనా ప్రభావం వున్నదనడానికి నిదర్శనమని ఆయన అన్నారు.

భారత్‌కు వ్యతిరేకంగా చైనా-పాక్‌లు ఎలా కలిసి పనిచేస్తున్నాయో సరిగ్గా మనిస్తూనే వున్నదని ఆయన అన్నారు.

దేశానికి ఏర్పడ్డ ప్రమాదంవల్ల ప్రభుత్వం ఆత్రుతతోనే వ్యవహరిస్తున్నదిదేశ సమగ్రతా పరిరక్షణకు కావలసిన సర్వతోముఖ చర్యలు తీసుకొంటూనే వున్నదని ఆయన చెప్పారు.

యల్. ఐ. సి. జాతీయకరణ

మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూలై 22

జాతీయకరణ చేసినందువలన జీవిత బీమా కార్పొరేషన్ సామర్థ్యం తగ్గిపోయిందని మొరార్జీ దేశాయ్ నేడు లోక్‌సభలో అన్నారు.

జీవితబీమా కార్పొరేషన్‌ను పికేంద్రీకరణకు ప్రీమియం రేట్లను తగ్గించేందుకు మొరార్జీ కమిటీ వ్యతిరేకించిందని అన్నారు.

మొరార్జీ కంపెనీలతో నిజలింగప్ప లాలూచీ

లోక్‌సభలో గందరగోళం

న్యూఢిల్లీ, జూలై 22

మొరార్జీ కంపెనీలతో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు సంబంధం వున్నదని ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యుడు శ్రీ లక్కప్ప ఆరోపించటంతో నేడు లోక్‌సభలో గందరగోళం ప్రారంభమైంది.

మొరార్జీ కంపెనీలపై శ్రీ లక్కప్ప కొన్ని ఆరోపణలు చేస్తూ ఆ కంపెనీలతో సంబంధం వున్నదని, కాంగ్రెసు పార్టీని నమ్ముకుంటూ నాశనం చేసేందుకై శ్రీ నిజలింగప్ప నాయకత్వం వహిస్తున్నారని శ్రీ లక్కప్ప ఆరోపించారు.

శ్రీ లక్కప్ప చేసిన విమర్శకు సమాధానం కాంగ్రెసు సభ్యులు. పరిశ్రమల మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అత్యంతరం చెప్పారు తనను తాను సమర్థించుకునేందుకు సభలోలేని ఒక వ్యక్తిపై నిజమైనవంటి ఆరోపణలు చేయటం విచారకరమని శ్రీ అహ్మద్ అన్నారు.

లక్కప్ప మరికొంతమందికి డబ్బు యిచ్చేందుకు శ్రీ మొరార్జీ నిరాకరించినందువలన ఆ కంపెనీలపై శ్రీ లక్కప్ప ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెసు సభ్యుడు శ్రీ యన్. పి. సి. నాయుడు అనటంతో తిరిగి సభలో గందరగోళం రేగింది.

శ్రీ నాయుడు అభాండాలు వేస్తున్నారని శ్రీ హేమదాసుపా (ఎ. యస్. పి.)అన్నారు.

ఎవరివర ఆరోపణలకు ప్రశ్న వస్తుయాన్ని వినియోగించుకోరాదని డిప్యూటీ స్పీకర్ శ్రీ భాదిక్సింగ్ సభ్యులను హెచ్చరించారు.

డాక్టర్ల వేతనాలపై కమిషన్ ఏర్పాటుకు డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 22

దేశంలోని డాక్టర్ల ఎమిలుమర్థిస్తున్నారు. వేతనాలను నిర్ణయించే నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పాటుచేయాలన్న డిమాండ్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ జె. కె. షా నేడు రాజ్యసభలో తోసిపుచ్చారు.

శ్రీ జె. ఎస్. ఆలమ్, డాక్టర్ జడ్. ఎ. శ్రీ వి. సి. నేథి తోసిపుచ్చారు.

రాజ్యసభలో నేడు ఒక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రైవేట్ జీవిత బీమా కంపెనీలన్నీ జీవితబీమా కార్పొరేషన్ సామర్థ్యవంతంగా పనిచేస్తున్నదని మొరార్జీ కమిటి తెలియచేసిందని శ్రీ సేఠీ అన్నారు. జీవిత బీమా కార్పొరేషన్ పెట్టుబడులలో 72 శాతం పబ్లిక్‌రంగ పరిశ్రమలలోని పన్నాయని మంత్రి తెలియచేశారు.

అంతకుముందు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథరావ్‌జీయా మాట్లాడుతూ మొరార్జీ కమిటి సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు. జీవితబీమా కార్పొరేషన్‌ను పికేంద్రీకరణకు ప్రీమియం రేట్లను తగ్గించేందుకు మొరార్జీ కమిటి వ్యతిరేకించిందని అన్నారు.

రాష్ట్ర సమైక్యతా పరిరక్షణకు దీక్ష

నూతన మంత్రివర్గానికి కాకాని హితవు

హైదరాబాద్, జూలై 22

బ్రహ్మానందరెడ్డి కొత్తమంత్రివర్గంలోని 28 మంది సభ్యులు రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకువెళ్ళి ప్రశాంతపరిస్థితి పునఃప్రతిష్ఠించడానికి సాయపడ వలసిందిగా రాష్ట్ర సమైక్యతకు సర్వతోముఖ ప్రజాభిప్రాయాన్ని సేకరించవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం కోరారు.

మంత్రిగా వున్న శ్రీ కాకాని వెంకటరత్నం యింకా కాంగ్రెసు అధ్యక్షపదవిలోనే వున్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మధ్య వచ్చిన అభిప్రాయ భేదాల వల్ల ఉత్పన్నమైన పరిస్థితి కుదుట పడుతున్నందుకు శ్రీ కాకాని తనసంతృప్తిని వ్యక్తంచేశారు. మంత్రులందరకు శ్రీ కాకాని యీ విషయాన్ని ఒక సర్క్యులర్‌ద్వారా తెలియచేస్తూ రాష్ట్ర కాంగ్రెసు అధీకృతకమిటీలన్నీ తమతమ సమస్యలను ఆయా మంత్రులతో చర్చించాలని కోరారు.

శ్రీకాకాళం, విశాఖ, వరంగల్లు, ఖమ్మం జిల్లాలలో నక్సలైట్లను అణచివేసేందుకు అత్యవసరమైన చర్యలు తీసుకోవలసిన ఆవసరాన్ని శ్రీ కాకాని నొక్కివక్కాణించారు. తద్వారా ప్రజల మరోభావంలో విశ్వాసాభివృద్ధిని కల్గించాలని ఆయన కోరారు.

ప్రభుత్వరంగ పరిశ్రమలచే ధరల పెంపుదల

కేంద్రమంత్రి శ్రీ పూనాచా ఖండన

న్యూఢిల్లీ, జూలై 21

బొకారో ఉక్కు కర్మాగారానికి పబ్లిక్ రంగంలోని పరిశ్రమలు స్వదేశీ ఖరీదరాలను సరఫరా చేస్తున్నందువల్ల వాటి ధరలు హెచ్చుగా పెరిగాయనే విషయాన్ని కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖామంత్రి శ్రీ సి. యమ్. పూనాచా నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

సంవత్సరానికి 40 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే బొకారోకర్మాగారం 1971 మార్చి ఆఖరునాటికి పూర్తికావచ్చునని ఆయన చెప్పారు.

రష్యన్లపర్యవేక్షణలో కాంట్రాక్టర్లమధ్య సహకారం లోపంవల్ల యీ కార్యం జరుగుతున్నదాయని శ్రీ రాం సింగ్ ప్రశ్నించాడు. ఇతర ఉక్కు కర్మాగారాలకు బొకారోకు వేరుగున్నదని ఖరారో విడివిగాలు స్వదేశం నుండి పొందవలసి వచ్చిందని శ్రీ పూనాచా చెప్పారు.

కర్మాగారానికి అవసరమయ్యే భాగాలను సరఫరాను తయారుచేసే విషయంపై రష్యనేతో సంప్రదింపులు జరుపుతున్నామని శ్రీ పూనాచా చెప్పారు. 1966 ఒప్పందం ప్రకారం 1970 జూలైనాటికి బొకారోయందుకు దశకు కావలసిన సరఫరాలు పూర్తిచేయ బడాలి. ఈ ఏడాదికాన్ని మార్చడం జరుగలేదు కర్మాగారం నిర్మాణం పూర్తి చేయడానికి సరఫరాలోటు ప్రస్తుత దశకు నష్టాన్ని కలిగించదు.

బొకారోలో కావలసిన విడిభాగాల తయారీని ప్రభుత్వరంగం పరిశ్రమలు పెంచాయనే శ్రీ గౌరీ మురహరి చారనను ఆయన ఖండించారు.

బొకారోను అంగీకరించబడిన టెండర్లు ఇంధ్రపీఠితో, అనీసీలో కూడుకున్నాయనే ఆరోపణలను పరిశీలిస్తానని శ్రీఅర్జున్ అరోరా శ్రీ రాజ్ నారాయణ్‌లకు శ్రీ పూనాచా హామీ యిచ్చారు.

చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక జరుగనిస్థితి

చిలకలూరిపేట, జూలై 22

చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నేడు జరగవలసివుండగా కాంగ్రెసు లోని రెండుముఠాల ఘర్షణ పరితంగా జరుగలేదు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. వెంకటేశ్వర్లు అకస్మిక మరణంవలన ఈ ఎన్నిక అవసరమైంది. నేటి ఉదయం 11 గంటలకు కొత్తచైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్. డి. ఓ. గతంలో ప్రకటించారు.

కాంగ్రెసులోని శ్రీ దాసయ్య, శ్రీ భరతుడు వర్గాల మధ్యనేటి ఉదయం మున్సిపల్ కార్యాలయం వద్ద ఘర్షణ జరిగింది. ఇరు పక్షాలవారు రాళ్లు విసుడుకొనగా కొందరు గాయపడ్డారు. పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

ఎన్నికల పర్యవేక్షణాధికారి సకాలంలో అసలు కార్యాలయానికే రాలేదు. కాబట్టి ఈ పరిణామాలవల్ల ఎన్నిక జరుగలేదు.

తిరిగి ఆగస్టు 6వ తేదీన ఎన్నిక జరుగుతుందని తెలియవచ్చింది. (వి. వి)

ప్రధానికి జ్ఞానయ్య అభినందనలు

న్యూఢిల్లీ, జూలై 22

దేశంలోని ప్రధాన ధ్యానులకు కార్యాలయం చేస్తూ అర్థినెన్సు జారీచేసినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి రు లక్షల మంది తంబాకులూ ఉద్యోగుల తరపున తంబాకు, బీడీ కార్మికుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ డి. జ్ఞానయ్య నేడు అభినందనలు తెలిపారు.

గుత్తవర్తకుల ప్రయోజనాలను అణచివేసేందుకు, సామాన్య ప్రజల పరిస్థితులు మెరుగుపరుచుకునే ఆర్థిక వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకరావడానికి ప్రభుత్వం మరికొన్ని చర్యలు తీసుకోగలదని గట్టిగా తన సమాఖ్య ఆశిస్తున్నదని తెలిపారు. అందుకు అవసరం తమ సహకారాన్ని, లోపాలను ప్రకటించారు.

శ్రీ సంజీవరెడ్డికి లోక్‌సభ అభినందనలు

న్యూఢిల్లీ, జూలై 22

స్పీకర్ హోదాలో లోక్‌సభకు అధ్యక్షత వహించి సదాచార్యకలాపాలను నిర్వహించుటలో శ్రీ సంజీవరెడ్డి ప్రదర్శించిన హుందాతనానికి, సాధించిన విజయానికి అభినందనలు తెలియజేసే తీర్మానాన్ని లోక్ సభ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆ తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్రపతి ఎన్నికకు పోటీచేస్తున్న శ్రీ సంజీవరెడ్డి గత అదివారం స్పీకర్ పదవికి రాజీనామా చేసిన విషయం పాఠకులకు విదితమే.

మతతత్వ వ్యతిరేక వారం

న్యూఢిల్లీ, జూలై 22

ఢిల్లీలో వచ్చే సెప్టెంబరులో "మతతత్వ వ్యతిరేక వారం" జరిపాలని ఢిల్లీ ఎడ్యూకేషనల్ ఫెడరేషన్ నిర్ణయించింది.

భారతీయ జనసంఘ్ కార్యక్రమం ఎంత ప్రమాదకరో తెలియచేస్తూ యీ వారంలో విద్యార్థి ఫెడరేషన్ సభలు సమావేశాలు జరుపుతుంది. ఈ సందర్భంగా మతతత్వ వ్యతిరేక సాహిత్య సంపుటం, అమ్మకాలు జరుగుతాయి.

(వి. వి. ఎ.)

పదిలక్షల మందికి నిరాశ్రయం

—అస్సాం వరదల్లో

గౌహతి, జూలై 20

ఉత్తుంగ తరంగిణియైన బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు ఉప్పొంగినందువల్ల శివసాగర్, లేఖ్‌పూర్ పట్టణాలలోని కొంత భాగం వరదలలో మునిగిపోయాయి. గౌహతి పట్టణంలోని కొంతిపూర్ ప్రాంతంహుడా నేటి ఉదయం వరద తాకిడికి గురైంది.

నదియ, దుధి పర్వత ప్రాంతాలలోని 500 మైళ్ళ లోయ పొడవున భూరలాన్ని తీవ్రపరుస్తూ ముందుకు పోతూ బ్రహ్మపుత్ర వరదలు శివసాగర్ ఎగువ అస్సాం మొత్తాన్ని నీట ముంచివేశాయి.

రాష్ట్రంలో రెండవ దఫా వచ్చిన వరదల వల్ల 10 లక్షలమంది ప్రజలు నిరాశ్రయులైనారని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

వరదనీరు పెరుగుతున్న కారణంగా శివసాగర్ పట్టణంలోని 4 వేలమంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మిలటరీ, పౌరఅధికారులు విరామంలేకుండా సహాయ కార్యక్రమాలు యిచ్చేప్రయత్నంలో వున్నారు.

'భారతి' అనే ఉపనది సముద్ర మట్టానికి 166 అడుగుల ఎత్తునవుంటే ప్రమాద స్థాయికి 3 అడుగులు దాటింది. వరద యింకా పెరగవచ్చని భావిస్తున్నారు.

దక్షిణ కామరూప్‌లోని రాంపూర్ సంచాయితీలో 25 గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి.

వీటిలో చిక్కుకుపోయిన 600 పశువులు వెంటనే అక్కడినుండి ఖాళీ చేయ దానికి ఏర్పాట్లు అత్యావశ్యకమైవుంది.

గోల్‌పరా జిల్లాలో బ్రహ్మపుత్ర వరద ప్రమాద స్థాయిని దాటి విశాలమైన పల్లపు ప్రాంతాలను, పంటపొలాలనుముంచివేసింది.

బ్రహ్మపుత్రా, దాని ఉపనదుల నీటి మట్టాలు గత 24 గంటలలో తీవ్రంగా పెరిగాయి. అందువల్ల గారోకొండల పల్లపు ప్రాంతాలు, గోయల్‌పారాజిల్లాలోని గోయల్‌పారా, ధూబ్రిపట్టణాలలో కొన్ని ప్రాంతాలు వరదనీటిలో మునిగిపోయాయి.

బ్రహ్మపుత్రానది దక్షిణఒడ్డునగల ముఖ్యమైన పట్టణాలన్నిటిలో 4 అడుగులోతున నీరు నిలిచిపోయివుంది.

ప్రమాదస్థాయిని దాటిన బ్రహ్మపుత్రానది నీటిమట్టం ఇంకా పెరుగుతుందని వరద నిరోధక అధికారులు తెలియజేశారు.

ఎగువ అస్సాంలో బ్రహ్మపుత్రానది నీటి మట్టం తగ్గుముఖం పట్టిందని అధికార వర్గాలవల్ల తెలుస్తుంది.

బ్రహ్మపుత్రానది దాటి ప్రాంతాలు వరదనీటిలో మునిగిపోయినందువల్ల అక్కడివున్న పేదలకొండి పశువులు యితర ప్రదేశాలకు తరలించారు.

వరదలకు గురియైన బ్రహ్మపుత్ర పట్టణాన్ని అస్సాం, నాగాలాండ్ గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ నేడు సందర్శించారు.

గౌహతివద్ద బ్రహ్మపుత్రానది నీటిమట్టం కొద్దిగా తగ్గింది. సివసాగర్ బ్రహ్మపుత్రా నది దక్షిణపు నేడు ఉదయం 3 గంటలకు గంట్లు పడ్డాయి. అందువల్ల గుర్‌మారా, కంచారా, మరి రెండు గ్రామాలు తీవ్రమైన వరదకు గురయ్యాయి. దాదాపు 40 వేల మంది ప్రజలకు గురూకా యల్. పి. పాఠశాలలో వసతి కల్పించారు. పోలీసులు సహాయకార్యక్రమాలను చేపట్టారు.

భారత్‌కు ప్రాజెక్టేతర సాయం 70 కోట్ల డాలర్లు

న్యూఢిల్లీ, జూలై 22

1969-70 సంవత్సరంలో ప్రాజెక్టేతర సహాయాల క్రింద భారత సహాయక దేశాల కన్సార్షియం ఇచ్చే మొత్తం అవసరాలు అందవని 70 కోట్ల డాలర్లు వుంటుందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో చెప్పారు.

మన దిగుమతి సామర్థ్యాలను దెబ్బతీసే విధంగా ప్రాజెక్టేతర సహాయం అవసరాలకు, పోయిలకు మధ్య గణనీయమైన వ్యత్యాసం వుందని తాను భావిస్తున్నానన్నారు, శ్రీమతి లలితా రాజగోపాలన్ ప్రశ్నకు జవాబుగా ప్రధాని లిఖిత పూర్వకంగా ఈ విషయం తెలిపారు.

ప్రాజెక్టు సహాయం విషయంలో భారత దేశానికి 40 కోట్ల డాలర్లుఅవసరముంటుందని కన్సార్షియం అంచనా వేసింది. మన అవసరాలతో పోల్చితే ప్రాజెక్టు సహాయంలో ఏమైనా తగ్గుదల వుంటుందేమో చెప్పడం కష్టమన్నారు.

'బర్కిలీ' వ్యాసరచన విజేతలకు బహుమతి ప్రదానం

బీరవరం, జూలై 23

విశాఖపాడి ఫిలింసొసైటీ అసోసియేషన్ ఆధ్వర్యాన బర్కిలీ కంపెనీవారు శ్రీ అక్కినేని తలపెట్టిన రజతోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు శ్రీ ఆలపాటి సుబ్బారావు తనెలు 19 వ తేదీన స్థానిక వెల్కంటాకీస్‌లో బహుమతి ప్రదానం చేశారు.

ప్రథమ బహుమతి శ్రీ ఎస్. ఆర్. పీడుగంటి (అమలాపురం), ద్వితీయ బహుమతి షేక్ ఇబ్రహీం (ఒంగోలు), తృతీయ బహుమతి, శ్రీమతి పి. నాగేశ్వరి భారతీదేవి (రాజమండ్రి.)

శ్రీ అక్కినేని నాగేశ్వరరావు సమక్షంలో బహుమతుల ప్రదానం జరిగింది.

ఈ ఉత్సవానికి బర్కిలీ కంపెనీ ఏరియా మేనేజరు శ్రీ చిత్తరంజన్ భూషా పాత్ర రయ్యారు.

శ్రీ నంబూద్రిపాద్‌కు చావన్ ఆహ్వానం

రాజ్యసభలో శ్రీ పల్లా ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 22

రాజ్యాంగ పరిధిలో రాజ్యాంగాన్ని బద్దలు చేయగలదున్న కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ ప్రకటనపై ఏర్పడిన తీవ్రమైన సమస్యలనుగురించి చర్చించేనిమిత్తం ఢిల్లీకి రావలసిందిగా కేరళ ముఖ్యమంత్రిని కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ ఆహ్వానించారు.

శ్రీ నంబూద్రిపాద్ ప్రకటన భారత రాజ్యాంగ మౌలిక విధానాలకు విరుద్ధమని కేంద్ర హోంశాఖస్టేట్‌మంత్రి శ్రీవిద్యాధరణ్ శుక్లా నేడు రాజ్యసభలో తెలియజేశారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీసభ్యులు పాయింట్ ఆఫ్ ఆర్డర్లు లేవనెత్తటంతో మార్క్సిస్టుపార్టీ పార్టీని నిషేధించాలని కాంగ్రెసుసభ్యులు డిమాండ్ చేయడంతో నేడు రాజ్యసభలో గందరగోళం జరుగుతోంది.

తాను అలాంటి ప్రకటన చేయలేదని శ్రీనంబూద్రిపాద్‌గాని, శ్రీ, ఎ.కె. గోపాలన్‌గాని ఖండించినట్లు ప్రభుత్వానికి ఇంతవరకు ఎలాంటి సమాచారం అందలేదని శ్రీ శుక్లా అన్నారు.

వారు చేసిన ప్రకటనవల్ల తీవ్రమైన సమస్యలు తలఎత్తగలవని, అందు వల్ల ఆ విషయాన్నిగురించి చర్చించడం అవసరమని ఆయన తెలియజేశారు ఈ విషయాన్నిగురించి చర్చించే నిమిత్తం ఢిల్లీ రావలసిందిగా శ్రీ నంబూద్రి పాద్‌కు హోంశాఖ ఆహ్వానించిందని చెప్పారు. చర్చల అనంతరం ఎలాంటి చర్యలను తీసుకోవాలనే విషయాన్ని నిర్ణయించడం జరుగుతుందన్నారు.

మార్క్సిస్టుపార్టీని నిషేధించాలనే శ్రీ ఎ. మలకర్జి డిమాండును స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దియానాథ్ పటేల్, శ్రీ లోక్ నాథమిశ్రా బలపరచారు.

ఆర్డినెన్సుద్వారా రాజ్యరక్షణ కాతియం చేయగలిగిన ప్రభుత్వం, రాజ్యాంగాన్ని పరిరక్షించేనిమిత్తం మార్క్సిస్టుపార్టీని నిషేధిస్తూ ఆర్డినెన్సును ఎందుకు జారీచేయడమ్ శ్రీ పటేల్ ప్రశ్నించారు.

న్యాయానుతరిక్షమైన కార్యక్రమాలతో పార్లమెంటున్న సందర్భాలలో తప్పితే యితర సందర్భాలలోపార్టీని నిషేధించే అధికారం ప్రభుత్వానికి లేదని మంత్రి తెలియజేశారు.

మార్క్సిస్టుపార్టీ నాయకుల ఉద్దేశాలపై ప్రభుత్వ అంచనాలనుబట్టి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయం ఆధారపడి వుంటుందన్నారు. చర్చల సందర్భంలో వారి పుట్టా లేమిటో తెలుసుకోవటం జరుగుతుందన్నారు.

రాజ్యాంగాన్ని పరిరక్షించే నిమిత్తం అవసరమైన చర్యలు గైకొనటం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు.

ప్రజాస్వామ్యానికే పూర్తిగా భిన్నమైన సిద్ధాంతాన్ని మార్క్సిస్టుపార్టీ సిద్ధాంతీకరించారన్నారు.

మార్క్సిస్టుపార్టీ విధానాలు ప్రభుత్వానికి తెలుసునని శ్రీ ఖన్నా అనగానే సభలో పెద్ద గందరగోళం జరుగుతోంది. ప్రభుత్వానికి తెలిసిన విధానాలను వివరించవలసిందిగా మార్క్సిస్టు సభ్యులు, కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, శ్రీయుతులు, విరేన్ మొయ్, ఎ. వి. కృష్ణమాచారి మొదలగువారు శ్రీ శుక్లాను డిమాండ్ చేశారు.

సమాధి అనుమతించినట్లయితే మార్క్సిస్టుల విధానాలనుగురించి, వారి చర్యలను గురించి చర్చించవచ్చునని శ్రీ శుక్లా తెలియచేశారు.

రాజ్యతరల వరదలలోవున్న వ్యక్తుల ప్రకటనలను గమనించటం ప్రభుత్వానికి అవసరమని ఆయన చెప్పారు.

మార్క్సిస్టుపార్టీ నాయకుల ప్రకటనకు మార్క్సిస్టుపార్టీ అధికార పత్రికలో ప్రకటించడం జరిగిందని శ్రీ ఎ. పి. జైన్ తెలియజేశారు.

మార్క్సిస్టు నాయకుల ప్రకటనను కేరళ చర్చ సంఘపక సంస్థలకు సభ్యులైన యిద్దరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు తీవ్రంగా ఖండించారని మంత్రి తెలియ చేశారు.

రాజ్యాంగ ప్రకారం జరిగేలను నిర్వహించాలని, కమ్యూనిస్టుల అవిశ్వాసంలో మంత్రి పద్మాలున్న కేరళ, బెంగాల్ రాష్ట్రాలను ప్రభుత్వం ఎందుకు కోరిందని శ్రీ ఎ. యస్ శుక్లా ప్రశ్నించారు.

ప్రభుత్వం పరిస్థితిని గమనిస్తున్నదని అవసరమనిపిస్తే ఏలాంటి చర్యలను తీసుకోవలసివైనా ప్రభుత్వం మన కాపాడ దని మంత్రి తెలిపారు నేడు.

జూలై 24న పుదుచ్చేరి శాసనసభ సమావేశం

పుదుచ్చేరి, జూలై 22

జూలై 24 సమావేశం కావలసిందిగా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. తి. షా శాసనసభ్యులకు జారీ చేశారు.

శ

రేడియో
గురువారం జూలై 24
శక 1890 ★ క్రోధి 2

'జై తెలంగాణా' పేరుతో భూస్వాములదాడులు

నల్లగొండజిల్లా కమ్యూనిస్టు సమితి ఖండన

నల్లగొండ, జూలై 22

నల్లగొండ జిల్లాలోని కాంగ్రెసు భూస్వాములు తెలంగాణాప్రజాసమితి పేరుతో కమ్యూనిస్టుపార్టీపైన, దానివెనుకాల వున్న పేద ప్రజానీకంపైన తమ వెనుకటి కక్షలను తీర్చుకొనుటకు గ్రామాలపైన సూర ఉమ్మడి దాడులకు పూనుకున్నారని నల్లగొండ కమ్యూనిస్టుసమితి క్రింది ప్రకటన గావించింది.

నల్లగొండ జిలాలోని చెందిన పల్లెడ అన్న గ్రామంపై ఇటీవల పెద్ద ఎత్తున దాడి చేసి "జై తెలంగాణా, కమ్యూనిస్టుపార్టీ ముర్దాబాద్" అని నినాదాలు చేస్తూ కమ్యూనిస్టుసార్టీ సభ్యులు, సానుభూతిపరుల ఇండ్లపై తొలబడి దొరికిన వారిని కొట్టి, బట్టలూడదీసి హింసించారు. వారి గూండా దౌర్జన్యాలకు ఆ గ్రామ ప్రజలు హడలిపోయి గ్రామం వదలి రక్షణ తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

పల్లెడ గ్రామంపై దాడి విజయోన్మాదం చెందిన భూస్వామ్య వర్గాలు ఆ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి కీలక-కేంద్రమైన పుట్టపాక గ్రామంపై పెద్ద ఎత్తున దాడి చేసి లొంగదీసుకొనుట ద్వారా ఆ ప్రాంతంలోని కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచి పెట్టుటకు తీవ్రమైన ప్లానులు వేసి కేంద్రీకరిస్తున్నట్లుగా తెలుస్తూవుంది.

ఈ ప్రాంతంలోని భూస్వామ్య శక్తులు తెలంగాణా ప్రజాసమితి పేరుతో కేంద్రీకృతమై కమ్యూనిస్టు ఉద్యమ కేంద్ర గ్రామాలపై దాడులకు పూనుకొనుటకు ఒక కారణముంది. అదేమంటే పుట్టపాక గ్రామ భూస్వాములు ఆక్రమించుకున్న 70 ఎకరాలకు పంజరు పూమి గత సంవత్సరం కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానున్న పేద ప్రజానీకం స్వాధీనపరచుకొని సాగుచేసుకున్నారు. అప్పటినుండి పేదప్రజలను తొలగించుటకు పోలీసు సహకారంతో తీవ్ర ప్రయత్నాలు చేసినా విఫలమైనారు.

దానితో ఆ ప్రాంతంలోని అన్ని గ్రామాలలో భూస్వాములు చేసులోవున్న ప్రభుత్వ బంజరు భూములను రక్షణ స్వాధీనపరచుకొనుటకు పేదప్రజలు ముందువచ్చారు. పేద రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యతతో ముందుకువచ్చిన ఈ ఉద్యమాన్ని ఎదుర్కొనుట భూస్వామ్య వర్గాలకు సాధ్యంగాక వారి శక్తి యుక్తులు ఉడిగిపోయి వెనుకటుతగ్గారు.

ఆ ఎదురు, ఈనాటకూడా కొనసాగుతున్న భూస్వామ్య వ్యతిరేక, బంజరు భూముల ఆక్రమణలూ పేద ప్రజల ఉద్యమాన్ని అణచి వేసేందుకు ఆ ప్రాంతంలోని కాంగ్రెసు భూస్వామ్య శక్తులు ఈనాడు తెలంగాణా ప్రజల న్యాయమైన హక్కులను కొనసాగనున్న ఉద్యమంలో జేరి తమ వెనుకటి కక్షలను తీర్చుకొనుటకు, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానున్న పేదప్రజల ఉద్యమాన్ని అణచుటకు పూనుకుంటున్నారు.

ఇది భూస్వాములు పన్నుతున్న మాటుకుట్రగా జిల్లా కమ్యూనిస్టు సమితి భావిస్తున్నది. భూస్వాములు తెలంగాణా ప్రజాసమితిపేరిలో కమ్యూనిస్టు ఉద్యమంపైన దాడిని కొనసాగించ దలచుకుంటే కమ్యూనిస్టుపార్టీ దానిని తిప్పికొట్టుటకు ఏ విధంగానూ వెనుకాడబోదని జిల్లా సమితి భూస్వామ్యశక్తులను హెచ్చరిస్తూవుంది.

తెలంగాణా ప్రజాసమితి పేరుతో భూస్వామ్యశక్తులు కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, దాడులను తెలంగాణా ప్రజాసమితి అర్థం చేసుకొని ఆ శక్తులను ఉద్యమం నుండి వేరుచేసి ఖండించాలని కోరుతూ, అలా చేయనిచో ప్రజాసమితి ఉద్యమ బాధ్యతనే శంకించవలసి వస్తుందని జిల్లా సమితి హెచ్చరిస్తున్నది.

జిల్లాలోని భూస్వామ్యశక్తులు తెలంగాణా ప్రజాసమితి పేరుతో గ్రామాలలోని పేద ప్రజానీకంపైన, కమ్యూనిస్టుకార్యకర్తలపైన కొనసాగిస్తున్న దౌర్జన్య హింసాకాండను ఎదుర్కొనేందుకు కమ్యూనిస్టు ఉద్యమంలోవున్న పేద ప్రజలంతా బహుముఖంగా నిలబడాలని, ప్రజాస్వామ్యశక్తులు, తెలంగాణా ప్రజల శ్రేయస్సును కోరే యువజనులు, విద్యార్థులు ముందువచ్చి భూస్వామ్యశక్తుల దౌర్జన్యకాండను ఖండించాలని జిల్లా సమితి విజ్ఞప్తి చేస్తూవుంది.

ప్రధాన కార్యక్రమంగా కుటుంబనియంత్రణ

తూర్పు గోదావరి జిల్లాలో

కాకినాడ, జూలై 21

వంగాయలోని యువజన నియంత్రణ ప్రధాన కార్యక్రమంగా తీసుకోవాలని తూర్పు గోదావరి జిల్లాలోని అన్ని వంగాయలను జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. టి. టి. కె. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

1969 ఆగస్టులో అన్ని వంగాయల్లో వేసక్టమీ నిర్వహణ నిర్వహించి, అత్యధిక పరిశోధన గడించాలని ఆయన సూచించారు.

ఇలాగే అన్ని ఏజెన్సీ ప్రాంతాలు ఉత్సాహంగా పనిచేయాలని కోరారు. ఇప్పటికే జిల్లాలోని 11 వంగాయల నుండి ప.ఒ.ఇ.ఎ. ప్రతి 20 వంగాయలలో ఒకరున్నారు. ఎంతో యితికి ఎంగాయితీ ఫలితం సాధించాలని, 7500 మానిలింగ్ గ్రాంజులను ఎల్లూరిపేట అధ్యక్షులు ప్రకటించారు.

భీలాయ్‌నగర్ ప్రవాసాంధ్ర పాఠశాల కార్యవర్గం

భీలాయినగర్, జూలై 22

భీలాయినగర్ 'ప్రవాసాంధ్ర పాఠశాల' జూన్ 29 వ తేదీన 1969-70 సంవత్సరానికి తమ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నది.

అధ్యక్షులుగా శ్రీ ఏ. విష్ణుమూర్తి, గౌరవాధ్యక్షులుగా శ్రీ శ్రీనివాసులు పెద్దిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. కృష్ణమూర్తి, కోశాధికారిగా శ్రీ వి. పూర్ణచంద్రరావు సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు ఎస్. నారాయణరావు, పి. రామారావు, కార్యవర్గ సభ్యులుగా మరో 9 మంది ఎన్నుకోబడ్డారు.

పై కార్యవర్గం కాక 25 మంది సభ్యులతోకూడిన బిల్డింగ్ ట్రస్టుబోర్డు, 5 గురు సభ్యులుగల సలహా సంఘం ఎన్నుకోబడింది.

ప్రీమియం రేట్లు తగ్గింపుపై సత్వర నిర్ణయం

లోక్‌సభలో శ్రీ పి. సి. సేఠీ హామీ

న్యూఢిల్లీ, జూలై 21

ప్రీమియం రేట్లను తగ్గించవలసిందిగా పరిశీలనా సంస్కరణల సంఘం చేసిన సిఫారసులను సత్వరమే అమలు పరచవలసిందిగా జీవితబీమాసంస్థను కేంద్ర ప్రభుత్వం కోరగలదని కేంద్ర ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. సి. సేఠీ నేడు లోక్‌సభకు హామీ యిచ్చారు.

పరిశీలనా సంస్కరణల సంఘం నివేదికను జీవితబీమా సంస్థకోర్టు పరిశీలించి దన్నారు పరిశీలన సంబంధమైన అర్జీలను తగ్గించవలసిందిగా మోరార్జీ కమిటీ సిఫారసుచేసిందని తెలియజేశారు. ఈ రెండు నివేదికలపై సత్వరమే నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని చెప్పారు.

పరిశీలనా సంస్కరణాల సంఘం సిఫారసులపై నిర్ణయాన్ని తీసుకోవటంలో ప్రభుత్వం జాప్యంచేస్తుందని డాక్టర్ సుశీల నయ్యర్ అన్నారు.

సత్యనారాయణ కన్నుమూత

కంకిపాడు బ్లాకు కమ్యూనిస్టు కార్యకర్త

విజయవాడ, జూలై 22

కంకిపాడు బ్లాకు కమ్యూనిస్టు కౌన్సిల్ సభ్యుడు, స్వర్ణకార సంఘ నాయకుడు శ్రీ నడివల్లి సత్యనారాయణ (46) గుండెజబ్బుతో బాధపడుతూ ఈనెల 16 వ తేదీ ఉదయం 4.30 గంటలకు కన్నుమూశారు. ఆయనకు 7 గురు పిల్లలు. భార్య, తల్లిదండ్రులున్నారు.

ఈయన మృతివల్ల కంకిపాడు బ్లాకు పార్టీ నిర్మాణంలో పెద్ద వెలితి ఏర్పడింది.

46 సంవత్సరాల క్రితం శ్రీ నడివల్లి ఆగన్నాథం, శ్రీమతి నారాయణమ్మలకు ప్రథమ పుత్రుడుగా స్వర్ణకార కుటుంబంలో శ్రీ నడివల్లి సత్యనారాయణ జన్మించాడు. గ్రామ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో 8 వ తరగతి వ్యాయిలు అర్థిక ఎరిద్రియల కారణంగా చదువుకు స్వస్తిచెప్పారు. స్వర్ణకారుడుగా జీవిస్తూ గ్రామంలో పేద విద్యార్థుల సౌకర్యార్థం వయోజన పాఠశాల నడిపారు. 1943 సంవత్సరంలో కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా చేరి విజయవాడ తాలూకా పెనమలూరు గ్రామంలో పార్టీ యిచ్చే అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూ ఎంతో అనుభవం సంపాదించి ప్రజా నాయకుడుగా గణతికెక్కాడు.

ఆయనకున్న సునిశితమైన వర్గదృష్టి, నమ్రత సౌశీల్యము అన్నివర్గాల ప్రజలను ఆకర్షించేది. పార్టీ సభ్యులు, పీడిత ప్రజలు ఆయనమీద అచంచలవిశ్వాసం చూపేవారు. పెనమలూరు గ్రామ పార్టీ శాఖ కార్యదర్శిగా, కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ సభ్యుడుగా ప్రముఖ పాత్ర నిర్వహించాడు.

స్వర్ణకార వృత్తితోపాటు హోమియో వైద్యం చేస్తూ పేద ప్రజలకు తోడ్పడ్డాడు. కృష్ణాజిల్లా స్వర్ణకార సంఘంలో ప్రముఖ కార్యకర్తగా పనిచేస్తూ పలు సంఘాలలో స్వర్ణకారసంఘం పిలుపు మనుసరించి సత్యాగ్రహంలో పాల్గొన్నాడు.

స్వర్ణనియంత్రణ చట్టం రావడంతో స్వర్ణకారవృత్తికి స్వస్తిచెప్పి జీవిత బీమా ఏజంటుగా తన వృత్తి చేపట్టాడు. ఆ రంగంలోకూడ ఆయన కృషి మిత్రుల సందరిని ఆకర్షించినది. జీవితబీమా ఉద్యోగుల, ఏజంట్ల సమస్యల గురించి జిల్లా ప్రముఖ కార్యకర్తగా పనిచేశాడు.

కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ సంతాపం

శ్రీ నడివల్లి సత్యనారాయణ మరణానికి కంకిపాడుబ్లాక్ కమ్యూనిస్టుకౌన్సిల్ గాఢసంతాపాన్ని తెలియజేస్తోంది. గత 26 సంవత్సరాలుగా పార్టీ సభ్యుడుగా ఉండి ఆయన చేసిన సేవకు ఆయనకు జోహార్లర్పిస్తోంది

దుఃఖసాగరంలో మునిగియున్న ఆయన భార్య, పిల్లలు తల్లిదండ్రులకు బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ తన సానుభూతిని వ్యక్తం చేస్తోంది.

రాయనపూడి హరిజనకాలనీ రోడ్డుమరమ్మతుకురు. 12 వేలు

కంకిపాడు సమితి జనరల్‌బాడీ తీర్మానం

కంకిపాడు, జూలై 21

కంకిపాడు సమితికి చెందిన రాయనపూడి హరిజనవాడకాలనీనుండి రైల్వే క్రాసింగుకు రోడ్డు మరమ్మత్తులకై రు 12 వేలు మంజూరు చేస్తూ సమితి జనరల్‌బాడీ సమావేశం తీర్మానం చేసింది.

ఈ మొత్తాన్ని పంచాయితీ సమితి జనరల్ ఫండ్సునుండి ఖర్చుచేస్తారు.

ఈ జనరల్‌బాడీ సమావేశానికి సమితి అధ్యక్షులు శ్రీ వి. కేశవరావు అధ్యక్షత వహించారు. సమావేశానికి 25మంది సభ్యులు హాజరయ్యారు.

అంబాపురం సర్పంచ్ షెడ్యూల్ కులాల సభ్యుడు శ్రీ టి దేవమణి సభ్యత్వాన్ని పునరుద్ధరిస్తూ తీర్మానించారు. 45 పంచాయితీలకు గాను 26 పంచాయితీల 1969 - 70 బడ్జెట్టు 1968 - 69 సవరణ బడ్జెట్‌లను ఈ సమావేశం ఆమోదించింది.

కృష్ణాజిల్లా విద్యాధికారి సలహామేరకు కుంచేలు అప్పర్ ప్రైమరీ స్కూలులో 7 వ తరగతిని ప్రారంభించుటకై కంకిపాడుసమితి 3 వ స్థాయిసంఘం తీర్మానం చేసింది. గొళ్ళపూడిలో సింగిల్‌టీచరు స్కూలును ప్రారంభించాలనీ, 'కేర్' సంస్థద్వారా గొడవర్రు గ్రామంలో 2 మధ్యాహ్న భోజన వసతి కేంద్రాలను నిర్వహించాలని కూడా తీర్మానించారు. దొడ్డేపూడిలో 15 మంది పిల్లలకు మధ్యాహ్న వసతికై ఒక కేంద్రాన్ని మంజూరు చేశారు.

నిడమానూరులో 60, గంగూరులో 51 హరిజన కుటుంబాలకు నేలాయింపబడిన స్థలాలకు పట్టాలు విడుదలచేయాలని తహశీల్దారును కోరాలని సమితి 5 వ స్థాయిసంఘం తీర్మానం చేసింది.

హరిజనుల ఆర్థికస్థాయి పెంచుటకై జిల్లా పరిషత్ నిధులనుండి ½ నమ్మిడికో రు13,14,200 ల ఋణాలు యివ్వాలని ఒక ఎరకాన్ని ప్రతిపాదించారు. ఈ ఎరకంలో హరిజనులకు ఋణాలపై దున్నపోతులు, ఆవులు, గొర్రెలు, యితర పనకరాలు, మరికొన్ని సరకులు యివ్వబడ్డాయి.

ఏలూరులో జూట్ కార్మికుల నిరాహారదీక్ష

ఏలూరు, జూలై 22

జూట్ మిల్స్ ఆకస్మాత్తుగా ప్రకటించిన అక్రమ లాకౌటు నిరసనగా 6 జట్లుగా కార్మికులు శ్రీయుతులు కె. చిన్నారావు, ఎం. సత్యనారాయణ, ఎస్. కన్నారావు, ఎస్. కె. చిన్న మకీన, డి. అప్పారావు, జి. అప్పారావు, ఎస్. మర్రయ్యరెడ్డి 24 గంటలు నిరాహార దీక్ష చేస్తున్నారు.

సత్తెనపల్లి తాలూకాలో

పడావుగావున్న 10 వేల ఎకరాల వివిధ రకాల బంజర్లు

మనది వ్యవసాయ దేశం. ఈ దేశంలో కీలకమైనది భూసమస్య. ఇది పరిష్కారం కావిడే మనే ఇతర సమస్యలు పరిష్కారం కావు. భూములకు గరిష్ట పరిమితి. నిర్ణయించి, చేదలకు, భూసంపకం జరిగినపుడూ, లక్షలాది ఎకరాల బంజరు భూములు, కూలి రైతులు సాగుజేసి, పండించినపుడే ఇది సాధ్యం?

కాని మన ప్రభుత్వం యీ పనికి పూనుకోదు. సత్తెనపల్లి తాలూకాలో 2 వేల ఎకరాలు శిస్తుకట్టిన భూమి బంజరుభూమి లున్నాయి. 8 వేల ఎకరాల పారెస్టు బంజరు భూములున్నాయి. మొత్తం 10 వేల యకరాలు బంజరు భూములున్నాయి. ఇవి సాగు కిమ్మని మూడు దశాబ్దాలనుండి అందోళన జరుగుతున్నప్పటికి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ఇప్పుడు పేదకూలిరైతులు సాగుచేస్తున్న భూములకు గూడా పట్టాలు యివ్వలేదు. ఏ ఫారాల ఆధారంతోను లీజుపట్టాల ఆధారంతోను గ్రామోద్యోగుల దయాదాక్షిణ్యాలతోను కాలం గడపవలసిన వస్తున్నది. ఏ మనషియైనా, ఈ భూములు నావేనని, కాస్తతంగా నాకే దక్కుతాయని, ఆత్మ విశ్వాసం వున్నప్పుడే భూములు సరిగా బంగారు పెట్టుబడగాని, సరిగా పాటుచేసుకొనుటగాని, దానివల్ల ప్రయోజనం పొందుటగాని, జరుగుతుంది. కాని ప్రభుత్వం యీ వాస్తవాన్ని గుర్తించుటకు నిరాకరించుకున్నది.

బంజర్లకు ధర నిర్ణయం

నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతమనే కారణంతో బంజరు భూములకు ఇంతవరకుపట్టాలివ్వక జాప్యంచేస్తున్నది.

ఎంతోకాలం నుండి సాగుచేసుకుంటున్నప్పటికి కౌలువల ప్రత్యేకం మంగించి యీ ప్రాంతంలో 2 సంవత్సరములు అయినప్పటికి ఇప్పుడు ప్రభుత్వం యీ బంజరు భూములకు దరకట్టి, యారాకి రెండు, మూడు పంటల వంతున 15 వాయిదాలలోశిస్తుతోపాటుగా చెల్లించాలంటున్నది. అంటే ఎకరానికి, శిస్తులు పెన్సులు, నల్‌వారీలు, నీటి తీరువా, మొత్తం కలిసి మరొక రెండు మూడు వందలవుతుంది. దర వన్నుడు కలిపితే ఎకరానికి అయిదు, ఆరు వందలు భరించవలసి వస్తుంది. అస్తవ్యస్తలేక పని పాటలు లేక, రెక్కాడితే గాని, డొక్కాడదని, పేదలు ఇంత మొత్తం చెల్లించుకోవాలంటే ఎలా చెల్లించగలరు?

రాయుడుపాలెం బంజరు

1950 లో రాయుడుపాలెం బంజరు 320 ఎకరాలు, పారెస్టునుండి విడగొట్టి రివెన్యూలో కలిపి రాజకీయ బాధితులకు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. కాని వారు యీ భూమి బాగు చేసుకోవడానికే ఎకరానికి మూడు నాలుగు వందలు ఖర్చు అవుతుందనీ, యీ భూమి వద్దని నిరాకరిస్తే 1951 లో నిండుజెల్ల, పెరిచర్లపాడు, దొడ్లేరు, కొండూరు, వేల్పూరు గ్రామాల వ్యవసాయకార్మికులు క్రమంగా చెట్టుకొట్టి, దుంపలేసి సాగులోకి తెచ్చిన తరువాత ప్రభుత్వం యీ కార్మికుల కన్నయంచేసి రాజకీయ బాధితులకు కట్టిపెట్టింది. అయినప్పటికి ఈ భూములో సాగు చేయకుండా నూరు యకరాలు మిగిలివుంది. కాని ప్రభుత్వం అది రాజకీయ బాధితులకేగాని ఇతరులు సాగుచేసుకోరాదని. వత్తిడితో కుక్కలాగా కాపాడు తుంది.

నింజరిపల్లి బంజరు

ఇది పూర్వం అగ్రహారం 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వానికిస్వాధీనం చేయబడిగింది, అప్పుడు సర్వే చేయబడింది. ఆ సమయంలో లేని బంజరు భూమి 163 ఎకరాలు. ఆ ప్రాంతపు పేదలు, సుగాలీలు, హరిజనులు, సాగు చేసుకొనుట ప్రారంభించారు. వాటికి కూడా ఇంతవరకు పట్టాలివ్వలేదు. అంతేగాక ప్రభుత్వం, విపరీతమైన జాగుచేయుటమ్లు స్థానికంగావున్న కొంతమంది పెత్తందార్లు, గ్రామోద్యోగులు ఆ భూములు పేదలకు దక్కకుండా అనేక అవాంతరాలను, తుదకు క్రిమినల్ నిబిల్ కేసులనుకూడా సృష్టించి ఇబ్బందిపెట్టినా తిప్పలు పెడుతున్నారు. అయినా వోర్పుతో, సహనంతో సాగుదార్లు యెన్ని అడ్డంకులు కలిగినా సాగుచేసుకుంటున్నారు.

కామేపల్లి బంజరు

ఇది 985 ఎకరాలు. ఈ ప్రాంతపు ప్రజలు పూర్వంనుండి ఎంతో అందోళనచేసి, ఎదుర్కొని చేయగా, రైతు కూలీలను ఆ భూమిని పూర్వం ప్రాథమిక పంచాయితీ ఉన్నప్పుడు తమవాత పారెస్టు డిపార్టుమెంటు ఏర్పడిన తరువాతగూడా అంచెంచెలుగా కొమిరీ పద్ధతి ప్రకారం. అసగా ఒకసాలు, రైతు వారీ పంట మరొక సాలు. అడవి చెట్లు, నాటుతూ కూడా సాగుచేసుకుంటూ అనేకయిబ్బందులను అధిగమించుకూ దానివల్ల కలిగే వ్యయ ప్రయాసలకు గురౌతూ అధాములను అండిపెట్టుకొని సాగు చేస్తూనే ఉన్నారు

అది పారెస్టునుండి విడగొట్టి రివెన్యూలో కలిపి కెనెంబ్సుకో-ఆపరేటివ్ సొసైటీ, యేర్పరిచి దానిద్వారా సాగుచేసుకొనుటకు, యిచ్చియున్నారు. కాని ఆ భూములకు ఏర్పాట్ పట్టా మాత్రమేయిచ్చి సాగుచేసుకుంటున్నారు. అందువల్ల మొదటి సంవత్సరం 2 వ సంవత్సరంకూడా 72 ఎకరాలు మాత్రమే సాగు చేశారని పిపారములు వ్రాయబడ్డవి, ఇప్పుడు మొత్తం సాగు చేయలేదనే నెపంతో మొత్తానికే ఎసరుపెట్టి, తిరిగి పారెస్టు భూమిలో కలిపి వేయాలనే ప్రయత్నం జరుగుతుంది.

ఇలాగే మరొకచోట మీరవల్లి పాలాపగ్గర పెనెంబ్సు కో ఆపరేటివ్ సొసైటీపెట్టి 125 యకరాలు సాగుచేయుటకిస్తారని జరిగింది. కాని తమ పెనెంబ్సు కో-ఆపరేటివ్‌సొసైటీలు విస్తరించుటప్రభుత్వంతగినశ్రద్ధవహించుటలేదు.

సాగులోకి తేవలసిన ఫారెస్టు బంజర్లు

ఈ ప్రాంతంలో తిండిమిడు, పారెస్టు బంజర్లు అనంతవేలు. ఇంకాకూడా ప్రాంతాలు పూర్వం వెంకట్రావిరాయుడి పాలన కాలంలో గ్రామాలుగా యుండేవి. తర్వాత అనేక సమయాలలో ఆ గ్రామాలు నుండి ప్రజలు నివిధ ప్రాంతాలకు వెళ్ళిపోవడంవల్ల రైతువారి భూములుగాను, పారెస్టులుగాను, పరిణమించినాయి. ఈ ప్రాంతమంతా పేరుకు మాత్రమే అడవులు గాని కంపగాని, వలసాయంగాని లేకుండేయుండను, అంతేగాక, చిన్నచిన్న చెట్లు, గుట్టలు మాత్రమే ఉన్నందు దాగుజేసి, సాగుచేస్తే, ఆహారకరువు తీరవచ్చు. అందుచేతనే అనేకసార్లు ప్రభుత్వ అధికారులే, యీ ప్రాంతంలో ఆవేశ పోట్లు, సాగుకు ఇవ్వవచ్చు నని పిపారములు వ్రాసి యున్నారు. అంతేగాక పారెస్టునుండి గూడా కాపువల్లి దగ్గరు విడగొట్టి రివెన్యూలో కలిపి సాగుకు యిచ్చారుగదా?

ఆది మరలా పారెస్టులో కలపాలనే ప్రయత్నం, న్యాయం కాదు 1950 లో వేలాయుడు పాలెం భూమి రాజకీయ బాధితుల కొరకు 320 యకరాలు విడగొట్టియిచ్చివున్నారు. యిప్పటికి 2 సంవత్సరముల క్రితమే సత్తెనపల్లి తహశీల్దారు వెంకటాయపాలెంపట్టణ తిమ్మాజీగూడెం, కొత్త పేట, నూరాం దగ్గర 1000 ఎకరాలు సాగుకు ఇవ్వవచ్చునని సిఫారసుచేశారు. సాగు చేసికొనుటకు భూమి ఇస్తింత పని ప్రజలు ఆందోళన చేస్తుంటే గిర్నిచెర్లి దగ్గర 9 వందల ఎకరాలు 2 సంవత్సరాల క్రితం పారెస్టులో కలుపుకోవడంలో అర్థమేమిటి? ఒక వ్రక్కన ప్రజల ఆందోళన, మరొక వ్రక్కన ప్రభుత్వం యిచ్చినహామీలే తిరిగికలుపుకోవడం చూస్తుంటే ప్రభుత్వానికి నిర్ణీతమైన విధానమే లేదనిపిస్తుంది.

బంజరు వివరాలు

ఇప్పుడు సాగుకు లాయకీగా వుండి పారెస్టు బంజర్లుగాయున్న భూములు గింజుపల్లి దగ్గర 900 వందల ఎకరాలు కొత్తపల్లి దగ్గర 700 వందల ఎకరాలు. అప్పంపేటదగ్గర మాచుకుంట భూమి400 ఎకరాలు. విడగొట్టినదివున్నది విడగొట్టని భూమిఎకరాలు(విడగొట్టినవి) విడగొట్టినవి 600 యకరాలు, దొడ్లేరువద్ద బందిబోరు 300 యకరాలు. దెవరంపాడు దగ్గర 400 ఎకరాలు, బెల్లంకొండవద్ద 300 ఎకరాలు. దెందులూరు పాలెం సమీపంలో తిమ్మాజీపేట 500 ఎకరాలు, కొత్తపేట సూరారెడ్డి 500 ఎకరాలు, ద్వార రావివద్ద 600 ఎకరాలు, సత్తెన్న గుడివద్ద 600 ఎకరాలు, చిన్న చిన్నప్రాంతాలు 800 ఎకరాలు. మొత్తం 8500 ఎకరాలు. విడగొట్టిన బంజర్లు, 6500 ఎకరాలు పారెస్టు బంజర్లు కలిసివున్నాయి.

ఇది 30 ఏండ్ల నుండి కాలూకాలోని పేదలు, హరిజనులు అనేక సభలు జరిపి, న్యాయాలు జరిపి, అందోళన చేసి, చేసి విసిగి వేసారివున్నారు. ఇక ఏమైనప్పటికి మంత్రులకు చింతకాయలు రాలనట్టు ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా యదార్థ ఏర్పాటులు అర్థం చేసుకొని, పారెస్టు బంజర్లన్నీ, యీ ప్రాంతంలోవున్న 6500 యకరాలు సాగు పెట్టి ప్రోత్సహించినట్లయితే అధికోత్పత్తి చేసి ప్రజలకు ఆహార కొరత లేకుండా చేయడానికి సాధ్యపడుతుంది. దాని యందుకు ప్రభుత్వం పూనుకోవలసి వెట్టుబడిదారీ, భూస్వామ్యవర్గ లక్షణాలను నిరసించుకుంటుంది. ప్రజలు ఆందోళనను అశక్తిని అపేక్షను తమరం సాధ్యంకాదు. తమ సంఘటిత శక్తితో, ఐక్యతాబలంతో ప్రజల ఆందోళనతో పేద రైతు వ్యవసాయ కార్మికులు సాధించి సాగుచేసుకోగలరు.

శ్రీశైలం ప్రాజెక్టు కార్మికులవిజయం

తొలగించిన 651 మంది కార్మికులను పనుల్లో పెట్టుకొనుటకు అధికార్లఅంగీకారం

శ్రీశైలం, జూలై 22

ఈనెల 8 వ తేదీన శ్రీశైలంప్రాజెక్టు ఎఫీసర్లు, ఈ ప్రాజెక్టులో 651 మంది కార్మికులను పనినుండి తొలగించారు. ఈ సమస్యను ప్రాజెక్టు అధికార్ల దృష్టికితెస్తే వారు దెక్కచేయలేదు.

అందుపై ప్రాజెక్టు ఎ. సి. టి. యు. సి. యూనియన్ నాయకత్వాన నిరాహారదీక్షలు కొనసాగించబడినవి.

ప్రాజెక్టులోని అన్ని కార్మిక యూనియన్లు శ్రీ పూలసుబ్బయ్య నాయకత్వాన ఐక్యకార్యాచరణ సంఘంగా ఏర్పడి - యీ సమస్యను చీఫ్ ఇంజనీయరు దగ్గరకుతీసికొని పోయారు.

వారు సమస్య తీవ్రతను గుర్తించివెంటనే కార్మికులను నిరాహారదీక్ష చేయవలసినదిగా ప్రాజెక్టు అధికారులకు ఆదేశాలను ఇచ్చారు. ప్రాజెక్టు ఆఫీసర్లు కార్మిక నాయకుల సమక్షంలో చర్చించి తీసివేసిన కార్మికుల నందరినీ పనిలోనికి తీసుకున్నారు.

ఇది ప్రాజెక్టు కార్మికుల, మరొక పని విజయముగా భావింపబడుచున్నది.

ఏ ఇంటుగా తన వృత్తి చేసట్టాడు. ఆ రంగంలోకూడ ఆయన కృషి మిత్రుల సందరిని ఆకర్షించినది. జీవితబీమా ఉద్యోగుల, ఏజంట్ల సమస్యల గురించి జిల్లా ప్రముఖ కార్యకర్తగా పనిచేశాడు.

కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ సంతాపం

శ్రీ నడివల్లి సత్యనారాయణ మరణానికి కంకిపాడుబ్లాక్ కమ్యూనిస్టుకౌన్సిల్ గాఢసంతాపాన్ని తెలియజేస్తోంది. గత 26 సంవత్సరాలుగా పార్టీ సభ్యుడుగా ఉండి ఆయన చేసిన సేవకు ఆయనకు జోహార్లర్పిస్తోంది

దుఃఖసాగరంలో మునిగియున్న ఆయన భార్య, పిల్లలు తల్లిదండ్రులకు బ్లాక్ కమ్యూనిస్టు కౌన్సిల్ తన సానుభూతిని వ్యక్తం చేస్తోంది.

రుణవిధానంపై సుబిమల్‌దత్తు కమిటి విమర్శ

న్యూఢిల్లీ జూలై 21

దేశంలోని పెద్దఆర్థికసంస్థలుచెందినవారు లలో హెచ్చు మొత్తంలో కొన్ని పెద్ద వాణిజ్య సంస్థలకుచెందినవి పారిశ్రామిక లైసెన్సులపై ఏర్పాటు చేసిన సుబిమల్‌దత్తు కమిటి నివేదికద్వారా తెలుస్తుంది.

బడుగు ప్రజానీకాల లక్ష్యాలకు వ్యతిరేకంగా ఈ సంస్థలు ఆర్థిక సహాయాన్ని అందచేయడం జరిగిందని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను కమిటీ తెలియజేసింది.

పైగా పేటు పారిశ్రామిక సంస్థలకు అందజేసిన రుణాలను ఈ కిటికీల్లోగా మార్పు చేయాలని కమిటీ సూచించినట్లు తెలుస్తోంది.

గతంలో బిర్లాహించిన లైసన్సింగ్ పద్ధతిని తీవ్రంగా విమర్శించింది. మొత్తం లైసన్సులలో ఎక్కువ భాగం పెద్ద పెద్ద వాణిజ్యసంస్థలకు చెందాయని కమిటి తెలియజేసింది.

ఇటీవల ప్రభుత్వం రద్దు చేసిన కొన్ని పరిశ్రమల లైసన్సులను తిరిగి మంజూరు చేయవలసిందిగా కమిటి సూచించింది.

వామపక్ష ఐక్యతే శరణ్యం

(4 వ పేజీ తరువాయి)

రాజకీయ సంక్షోభం యింకా తీవ్రతరమైంది. క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీలో కి వర్గాలున్నప్పటికీ, నాయకత్వం మీదో పిడంగా రాడుగు లాక్కొస్తున్న ప్రభుత్వ, ప్రధాన కార్యదర్శి పిళ్ళాలి మాత్రం ఇటలీ సమస్యలు పరిష్కారం కావాలంటే మిత వాద మార్గాన్ని అనుసరించాలని బెదిరించాడు. ఈ సమావేశమైన పెంటనే క్రిస్టియన్ డెమోక్రాటిక్‌పార్టీ నాయకత్వంలో ఒకడైన అండ్రియోటి వాషింగ్టనుకు వడుగెత్తాడు. యూరోపియన్ పరిస్థితులనుగురించి మాట్లాడటానికి అనే పేరుతో నా, అమెరికా ప్రభుత్వ వర్గాలకు ఇటలీ పరిస్థితులను గురించి వివేదించుకుంటారు.

గారల వారంలో వివిధ రాజకీయ పక్షాల మధ్య సంకుచితమైన కదలికా, రాజకీయ సంభాషణలూ జరుగుతాయి. బహుశా ఇటలీ మరో నాలాగణ ఎన్నికలకు కదలిపోవచ్చు

(న్యూయేజ్ నుంచి)

చిన్నకార్ల తయారీకై త్వరలో నిర్ణయం

కేంద్రమంత్రి ఫక్రుద్దీన్ వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 21

త్వరలో చిన్నకార్ల తయారీపై ఒక నిర్ణయం తీసుకోవడానికి అవకాశమున్నదనే ఆశాభావాన్ని పారిశ్రామికాభివృద్ధి మంత్రి ఫక్రుద్దిన్ అలి అహ్మద్ నేడు రాజ్యసభలో వెలిబుచ్చారు.

ప్లానింగ్ కమిషన్‌తో ఆర్థిక మంత్రిత్వ శాఖలో చర్చలు యిదివరకే జరిగాయి.

పాతగన్నవరం సహకార సొసైటీ పాలకవర్గం రద్దు

స్వార్థపరవర్గాల పెనుగులాటలో ప్రత్యర్థివర

విశాలాంధ్ర

1969 జూలై 23 బుధవారం

చరిత్రాత్మక నిర్ణయం - 3

బ్యాంకుల జాతీయకరణ చర్య ప్రజల ప్రయోజనాలను నెరవేర్చాలంటే ఈబ్యాంకులలో పరిపాలన ప్రజాస్వామిక పద్ధతిపై పునర్వ్యవస్థీకరించినప్పుడే సాధ్యం. జాతీయ కరణపై నమ్మకం లేనివారని కీలక స్థానాలనుండి తొలగించటం. గుత్తపెట్టుబడి దారులకు సేవచేయడానికి అలవాటుపడిన బురాక్రటిక్ అధికారులచేతులనుండి మేనేజిమెంటును స్వాధీనపరచుకోవటం అవసరం. ప్రభుత్వంఏర్పరచే సలహా బోర్డులలో బ్యాంకు ఉద్యోగుల ప్రతినిధులకు,జాతీయకరణ సూత్రాలను మనస్ఫూర్తిగా అంగీకరించే ఆర్థిక వేత్తలకు స్థానం యివ్వాలి. ఆ విధంగా చేయని పక్షంలో అనేక రూపాలలో బ్యాంకుల జాతీయకరణ కార్యక్రమాన్ని తమ ఏజెంట్ల ద్వారా బడా పెట్టుబడిదారీవర్గాలు తల్లక్రిందులుచేసే ప్రమాదం ఉంది.

నేడు ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు లాభసాటిగా నడవకపోవడానికి, జాతీయం చేయబడిన సంస్థలు నష్టంతో నడవడానికి, వాటి నిర్వహణలో ఇట్టి ప్రజాస్వామిక పద్ధతులను ప్రవేశ పెట్టకపోవడం, ఆయా సంస్థలలో పని చేస్తున్న కార్మికుల సలహాలను పెడచెవిని పెట్టడమే కారణం.

జాతీయం చేయబడిన జీవితభీమా సంస్థ నిధులను కోట్ల కొలదిగా తిరిగి బడాపెట్టుబడిదారీ వర్గాలకే పెట్టుబడిగా ముట్టచెబుతున్న సంగతి అందరికీ తెలిసిన విషయమే.

అందుచే బ్యాంకుల జాతీయకరణ జయప్రదం గావాలంటే బైటనుండి గుత్తపెట్టుబడిదారీవర్గాలు, వారి బాకాలుగా పనిచేసే గుత్తపత్రికలు చేసే దాడిని తిప్పి కొట్టడమేకాక, జాతీయం చేయబడిన బ్యాంకులకు శల్యసారథ్యంచేసే ప్రచ్ఛన్న శక్తుల ప్రమాదంనుండి కూడా రక్షించుకోవలసిన అవసరంఉంది.

ఈ విషయంలో బ్యాంకు ఉద్యోగుల సంఘాలు చైతన్యయుతంగా తమ కర్తవ్యాన్ని నిర్వహించాలి. బ్యాంకులను జాతీయంచేస్తే ఉద్యోగులలో నిర్లక్ష్యభావం పెరుగుతుందనీ, విపరీత జాప్యం, రెడ్‌టేపిజం ప్రబలుతుందనీ అప్పుడే ప్రతికూలవర్గాలు ప్రచారం ప్రారంభించాయి. గోయంకా పత్రిక "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" సంపాదకుడు ఫ్రాంక్ మొరే ఈవిధమైన విషపూరితమైన ప్రచారంమొదలు పెట్టారు. బ్యాంకుల జాతీయకరణ సాధించుకోడానికి పెద్దయెత్తున పోరాటంసాగించిన బ్యాంకు ఉద్యోగులు, ఆదరణలో ఈకార్యక్రమం జయప్రదం చేయడానికి, అభివృద్ధిగాములు అండదండలతో, రెడ్‌యూనియన్ సమైక్యతతో తీవ్రపోరాటం సాగించాలి. బురాక్రటిక్ పద్ధతులకు, స్వార్థప్రయోజనాలకు, అవినీతికి అలవాటుపడిన బ్యాంకు అధికారుల తెరవెనుక లావాదేవీలు ఎప్పటికప్పుడు బహిర్గతం చేయడంతోబాటు ప్రజలతో, ఖాతాదార్లతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలి. వారి ఆదరాభిమానాలను చూరగొనాలి.

జాతీయం చేయబడిన బ్యాంకుల పరిపాలనా నిర్వహణ విషయమై అఖిలభారత బ్యాంకు ఉద్యోగుల సంఘం ప్రధానికి ఒక మెమోరాండం సమర్పించనున్నట్లు ప్రకటించింది. ఈ సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ఉద్యోగుల సంపూర్ణ సహకారాన్ని తీసుకోవడం అవసరం.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈ 14 బడా బ్యాంకుల జాతీయంతోబాటు ఎగుమతి దిగుమతి వ్యాపారంలో కీలక స్థానంలోఉన్న 15 విదేశీ బ్యాంకులనుకూడా జాతీయంచేయాలి. ఆ విధంగా చేయనిదే అండర్ ఇన్‌వాయిసింగ్, ఓవర్ ఇన్‌వాయిసింగ్‌ల ద్వారా విదేశీ మారకంలో జరిగే దగా, మోసం, బ్లాక్‌మనీ చిద్విలాసాలు అరికట్టడం సాధ్యంకాదు. బ్యాంకుల జాతీయకరణను వమ్ముచేయాలని స్వదేశీ విదేశీ గుత్తపెట్టుబడిదారీ వర్గాల కుమ్మక్కును ఎదుర్కోవడం సాధ్యంకాదు.

అదేవిధంగా బెంగుళూరు తీర్మానంలోని ఇతర అంశాలను అంటే జనరల్ ఇన్సూరెన్సు వ్యాపారాన్నిజాతీయంచేయడం, పట్టణ ఆస్తులపై పరిమితి - మున్నగువాటిని అమలుజేయడానికి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సత్వరచర్యలు తీసుకోవాలి.

ఈ చర్యలన్నీ తీసుకున్నప్పుడే బ్యాంకుల జాతీయకరణ జయప్రదం కావడానికి, దేశ ఆర్థిక వనరులపై గుత్తపెట్టుబడిదారీ వర్గాల ఆధిపత్యాన్ని అరికట్టడానికి, వీలవుతుంది. ప్రభుత్వం చెబుతున్న ఆర్థిక వ్యత్యాసాలు, ప్రాంతీయ అసమానతల నిర్మూలన సుసాధ్య మవుతుంది.

బెంగళూరు సమావేశ తీర్మానాన్ని పాక్షికంగా అమలుజేసి వూరుకోవడం అంటే త్రాచుపాముతోకను త్రొక్కి వూరుకోవడమే కాగలదు. గుత్తపెట్టుబడిదారీ వర్గాల, వారి ఏజెంట్ల విజృంభణకు, తిరుగుదాడికి అవకాశం యివ్వడమే కాగలదు.

ఆర్థికవ్యవస్థ శిఖరస్థాయిలో ఉన్న అన్ని కీలకమైన స్థానాలను ప్రభుత్వం స్వాధీనపర్చుకొన్నప్పుడే ఈ వర్గాల పెత్తనానికి పూర్తి స్వస్తి జరుగుతుంది.

విజయవాడ పట్టణ డి.ఎం.కె.కార్యదర్శిగా శ్రీ డి. కుప్పుస్వామి

విజయవాడ, జూలై 22

విజయవాడపట్టణ డి. ఎం. కె. పార్టీ కార్యవర్గ సమావేశం శ్రీ రాజా అధ్యక్షతన ఈనెల 17 వ తేదీన జరిగింది.

కార్యదర్శి పదవిలోవున్న శ్రీ సి.ఎస్.ఎమ్. నాయుడు రాజీనామా చేసినందున ఆస్థానంలో శ్రీ డి. కుప్పుస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

తెలుగు నాటక కళాసమితి నూతన కార్యవర్గం

హైదరాబాద్, జూలై 22

హైదరాబాద్ ఆల్ఇండియా జనరల్ కార్యాలయం తెలుగు నాటక కళాసమితి, నూతన కార్యవర్గం ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షులుగా శ్రీ యస్. సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులుగా శ్రీ ఎస్. వి. రాఘవరావు, కార్యదర్శిగా శ్రీ ఎం. వి. రమణ, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎం. సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీ సి. హెచ్.చాంబర్ వైస్. కార్యవర్గసభ్యులుగా మరో 7 గురుఎన్నుకోబడ్డారు.

ఇటలీలో సుస్థిర ప్రభుత్వ స్థాపన

వామపక్ష ఐక్యతే శరణ్యమని ఇటలీ కమ్యూనిస్టుపార్టీ ఉద్ఘాటన

జులై 8 న, మధ్యేవాద - వామపక్ష మిశ్రమ ప్రభుత్వం యొక్క ప్రధాన మంత్రి మేరియో రోమర్ రాజీనామా ఇవ్వడంతో ద్వితీయ ప్రపంచ సంగ్రామం తరవాత ఎన్నడూ లానంతటి గాఢమైన ప్రభుత్వ సంక్షోభం ఇటలీ నెదుర్కొన్నది.

ఈసూచన పరిస్థితిగురించి చర్చించేందుకు ఇటలీ కమ్యూనిస్టుపార్టీ జూలై 8 వ తేదీన సమావేశమై, ప్రస్తుతం ఇటలీ నెదుర్కొన్న సమస్యల నెదుర్కొని పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించగల సంస్కరణాత్మకమైన ప్రభుత్వ స్థాపనే ఇటలీకి తక్షణావశ్యకత అని ప్రకటించింది.

ఏదేళ్ళపాటు పరిపాలించిన మధ్యేవాద - వామపక్ష మిశ్రమ ప్రభుత్వాన్నే మరల యేర్పరచాలని ప్రయత్నించడం అసంబద్ధమేకాక అపాయకరంకూడా. ప్రజల కోర్కెలను తీర్చడానికీ, దేశ సమస్యలను ఎదుర్కొనడానికి శక్తిగల ప్రభుత్వం ఈ కాదు ఇటలీకి కావాలి అని కార్యవర్గం ఉద్ఘాటించింది.

క్రిస్టియన్ డెమోక్రాట్లు

ఇంతలో జులై 9 వ తేదీన క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ జాతీయ సమితి సమావేశమై అంతరంగిక సభేశాలను పద్ధలాటు చేస్తున్నారు. ఆపార్టీలో ఉండే 3. 9 మంది బాలా ఎనిస్వరం రాజీనామాలు పూర్తి చేయబడినాయి. పలితంగా అన్ని మజారా ప్రతినిధులతో కూడిన కార్యవర్గ మేర్పాటైంది. ప్రధాన కార్యదర్శి పాతవాడే. మితవాది, అధ్యక్షుడు ఆ పార్టీ అధినాయకుల్లో ఎక్కువ పలుకుబడి కలిగినవాడు. ఒక మాజీ ప్రధాన మంత్రి అయిన అల్డోమోరో.

ఇలా నడుస్తున్న తర్వాత క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ క్రితం మాదిరి మధ్యేవాద-వామపక్ష మిశ్రమ ప్రభుత్వమే మరల రావాలని ప్రకటించింది.

సోషలిస్టుల్లో చీలికలు

జూలై 9 వ తేదీన సమావేశమైన ఇటలీ సోషలిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం సమావేశమై మరలా మధ్యేవాద వామపక్ష సంకీర్ణ ప్రభుత్వమే కావాలని తీర్మానించింది. దీనికి జూలై 4 వ తేదీన ఈ పార్టీలోని మితవాదులు చీరిపోయి యూనిటేరియన్ సోషలిస్టు పార్టీని ఏర్పాటు చేసుకున్నందువలననే ఇటలీ ప్రభుత్వం పతనమైంది.

ఇటలీ సోషలిస్టు పార్టీలోని అతివాదవర్గం కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకోవాలని చేసిన ప్రతిపాదన ఓడిపోయింది. ఆ పదవిని భారీగానే ఉంచాలని మెజారిటీ అభిప్రాయపడ్డది ఏకో ఒకనాటికి. డీగోలీలాగా గ్రామీణ వాస్తవస్థితిగమనికి చేపుకున్న పెట్రోనెన్సీని ఎలాగైనా ప్రతిమారి అధ్యక్షునిగా తీసుకురావచ్చునని పిళ్ళ ఆశ. పెట్రోనెన్సీ సోషలిస్టుపార్టీ అధ్యక్షపదవికి రాజీనామా చేశాడు. మళ్ళీ ఓటు మారు దగ్గిరనుండి మొదలెట్టడానికి నాకు తీరికలేదూ. ఓపికలేదూ అంటున్నా- లింకా సోషలిస్టుపార్టీ సభ్యత్వాన్ని మాత్రం వదులుకోలేదు.

ఇటలీ అధ్యక్షుడు సరగాట్ సుస్థిర ప్రభుత్వ స్థాపనకు అనుపానులను శోధిస్తున్నారు. జులై మొదటివారంలో మధ్యేవాద-వామపక్ష సంకీర్ణ ప్రభుత్వం, భాగస్వామ్యపార్టీలయొక్క ఆంతరంగిక కల్లోలాల మూలంగా పతనమైంది. పతనమైన ఈ ప్రభుత్వం యొక్క స్థానంలో కమ్యూనిస్టు, తదితర వామపక్ష మిశ్రమప్రభుత్వస్థాపనమే ప్రస్తుత ప్రతిష్టంభనా పరిష్కారానికి శరణ్యమని ఇటలీ కమ్యూనిస్టుపార్టీ ఉద్ఘాటించింది.

ఎవరి ఎత్తుగడలూ సాగవు

అయితే ఈ క్రిస్టియన్ డెమోక్రాట్లవిగానీ, మితవాద సోషలిస్టులవిగానీ ఎవరి ఎత్తుగడలూ సాగే అవకాశం లేదు. ఇటలీని అతిస్తున్న సమస్యలు వీళ్ళవల్ల ఉపశమించేట్లూలేవు. ఫ్లోరియా దక్షిణ ప్రాంతంలో రైతాంగమూ వ్యవసాయ కార్మికులూ జూలై 25 వ తేదీన సమ్మె ప్రారంభించితే ఈనాటికది పెరిగి, విస్తరించి ఇటలీ కష్టజీవి జన సామాన్యంలో అతి వికృష్టంగా దోచివేయబడుతూన్న 3 లక్షల 60 వేల మందిని ఆకట్టింది. ఈ ఎత్తడి ఆ ప్రాంతంలో ఇతర పట్టణాలకూ కూడా వ్యాపిస్తున్నది. ఒక పట్టణంలో పేదలు ఆక్రమించుకున్న ఒక హోటు నిజవరం "మాస్సేయుల చేతుల్లో ఇక నేమ్రోయూ మార్కెటు పడుతూ ఉండడానికి తిరస్కరిస్తున్నాము"అని పెద్ద బానర్ వేలాడుతూండడంయూ స్త్రీ కార్మికుల్లో కలిగిన సూతన చైతన్యాన్ని అర్థంచేసుకోవచ్చును.

ఇటలీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లూయిగీలాంగో వెనుకకు, ఇంకా ఎక్కువ సమతుల పరిష్కార మార్గాలను గురించి ఆలోచించడం ప్రయోజకరమైన శ్రమ" అని హెచ్చరించాడు.

కమ్యూనిస్టుపార్టీ పత్రిక లాయూనిటాకు యిచ్చిన ఇంటర్వ్యూలో "ఈ సమయంలో మన పార్టీని అవహించే బాధ్యతను మేం గుర్తిస్తున్నాం. ఈ బాధ్యత నిర్వహణకు విస్తృతమైన రాజకీయ పోరణం తీసుకోవలసిన అవసరమేర్పడ్డది. వెంటనే మన పార్టీ సంస్థలన్నీ, మన కార్యకర్తలందరూ తమ సమాధానాలని సరిచేసుకోవాలి," అని ఉద్ఘాటించాడు.

సోషల్ డెమోక్రాట్లు తమ పార్టీని "అట్లాంటిక్ కూటమి యందు సమతాసాధన విశ్వాసంతో బంధించాలనీ, అమెరికాయే మార్గదర్శకమైన రాజ్యంగా నమ్మించాలనీ సోషల్ డెమోక్రాట్ల ప్రయత్నమైన కోరిక అని పేర్కొంటారు.

ప్రజాస్వామికానికి ప్రమాదం

పరిపాలకవర్గం మితవాదంవేపు పయనిస్తున్నదనీ, దేశయొక్క ప్రజాస్వామిక వ్యవస్థకే మనుగడనీ అవకాశ మున్నదనీ సోషలిస్టుపార్టీలో చీలిక సూచిస్తున్నది. ఇది ఆనందపడేటీ కాదు. అందువల్ల అలాంటి ప్రయత్నాల నన్నింటినీ తీవ్రంగా ఎదుర్కొనడానికి ఆయుధమయ, ప్రజాతంత్ర శక్తుల సర్వసిద్ధం కావాలి.

గడచిన రోజుల్లో జరిగిన సంఘటన లన్నిటికీ, ఉత్తమజీవన ఎరిస్టియలకోరకూ, ఇటాలియన్ సమాజం యొక్క సమస్యలనన్నింటినీ పరిష్కరించగల సంస్కరణల కోరకూ ఇటాలియన్ ప్రజలు సుదీర్ఘంగా సాగించిన పోరాటం పురోగామిగా ఉన్నది. ఈ ఉద్యమంలో ప్రధానాంశమేమంటే, క్రేడ్‌యూనియన్ ఐక్యత. దాంతోపాటు కార్యాచరణ ఐక్యత. తద్వారా ఇటలీ కార్మికులందరికీ ఒకే ఒక క్రేడ్ యూనియన్ సంస్థ కావాలనే వాంఛ ప్రబలడం గమనించాలి.

సోషల్ డెమోక్రాటిక్ నాయకులు ఈ పరిణామాలను కనిపెట్టారు. ఈ సమయంలో సోషలిస్టు పార్టీని చీల్చడంద్వారా రాజకీయ కార్యాచరణ వామపక్షివైపు మొగ్గకుండా మితవాదం వైపుకు మొగ్గేట్లు చేయాలని ఉద్దేశించారు.

జూలై 4 వ తారీఖున కేంద్రకమిటీ సమావేశంలో చీలికను తెచ్చిపెట్టి ప్రభుత్వం రాజీనామాకు కారణమైన తక్షణ సమస్య యేమంటే కమ్యూనిస్టులతో స్థానికంగా కానీ జాతీయ ప్రభుత్వ స్థాయిలోగానీ పొత్తు పెట్టుకోవడనీ, మధ్యేవాద వామపక్ష కలయికకూ, ఉత్తర అట్లాంటిక్ కూటమికి బలపర్చాలనీ పెట్రోనెన్సీ ప్రతిపాదించిన తీర్మానం 67.52 ఓట్లతో నిరాకరింపబడ్డది.

అతివాద ప్రతినిధులలో ఎడమిత సహకారమూ, చేతలలోని రాజకీయ పరిణామాలు యికా మారనప్పుడూ అమోదిస్తూ ప్రతిపాదించిన తీర్మానం నెగ్గింది. దీంతో మితవాదులు వాకౌట్ చేశారు. వెంటనే యూనిటీ సోషలిస్టుపార్టీని స్థాపించారు. ఈ పార్టీ 1903 లు పూర్వం నున్నిసోషలిస్టులతో కలవక పూర్వం సోషల్ డెమోక్రాటిక్ పార్టీని పోలినది.

గడచిన మే నెల ఎన్నికల్లో ఇటలీ కమ్యూనిస్టు పార్టీకి 8 00 000 పెరిగాయి ఓట్లుమొత్తం 85. లక్షల 55 వేల ఓట్లు రావడంతో చిత్తశుద్ధిగా ఏర్పడిన అతివాద విధానాన్ని అనుసరించాలంటే కమ్యూనిస్టులతో సహకరించడంతా సాధ్యమవదని తేలిపోయింది.

క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ జాతీయపార్లమెంటులో 120 మందిగాను 46 గురే మితవాదులు గెలవడంతో, ఆపార్టీలో కలవరం మొదైపోవడంతో, ఇటలీ

(మిగతా 3 వ పేజీలో)

సోషలిస్టుసమాజ నిర్మాణంకోరి విద్యార్థుల పాత్ర

గుంటూరు విద్యార్థుల సభలో శ్రీ నీలం రాజశేఖరరెడ్డి వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జూలై 22

సోషలిస్టు సమాజ నిర్మాణానికై జరుగుతున్న పోరాటంలో విద్యార్థుల పాత్ర ఎక్కువగా వున్నది, అందులో విద్యార్థులు మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాలను బాగా అధ్యయనం చేయాల్సి వుంటుందని 17 వ తేదీన జరిగిన గుంటూరు విద్యార్థుల సభలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి ఉద్ఘాటించారు.

17 వ తేదీన విద్యార్థి పెడేరేషన్ ఆవ్వ ద్యాన జరిగినసభలో శ్రీ రాజశేఖర రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో సోషలిస్టు సమాజ నిర్మాణానికి జరుగుతున్న పోరాటంలో విద్యార్థులు పాల్గొనుటకూ వారి విద్యాభ్యాసానికి వైరుధ్యం వుండాల్సిన అవసరం లేదు అన్నారు.

కొందరు విద్యార్థులు ప్రత్యేక తెలంగాణా వుద్యమం, వుత్తరాదిని హిందీ వుద్యమం, మదరాసులో హిందీ వ్యతిరేక వుద్యమం బొంబాయిలో దక్షిణాదివాళ్ళను వెళ్ళగొట్టాలనే వుద్యమాల్లో కొట్టుక పోతున్నారని అంటూ ఏ వుద్యమం సమాజ పురోగతికి తోడ్పడుతుందో, ఏ వుద్యమం సమాజ వినాశనానికి దోహదం చేస్తుందో అది పరిశీలించాల్సిన బాధ్యత విద్యార్థులకంపై వున్నదని ఉద్ఘాటించారు.

మార్క్సిస్టు సిద్ధాంత గ్రంథాల అధ్యయనం సమాజ పరిణామాలను వినాశకర పోకడలను పరిశీలించుటకు భవిష్యత్ జీవిత విధానానికి ఎంతగానో తోడ్పడునని శ్రీ రాజశేఖర్ రెడ్డి వివరించారు.

శ్రీ మొహిత్ సేన్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ, ఈనాడు విద్యార్థిలోకం శరవేగంతో ఎదుగుతున్నదని పాతపద్ధతులు విధానాలు విద్యార్థిలోకాన్ని ఆకర్షించలేవని అన్నారు. ఫ్రాన్స్, ఇటలీ పశ్చిమజర్మనీ మున్నగు దేశాలలో అభ్యుదయకర విధానాల ఏర్పాటుకు పోరాడిన విద్యార్థిలోకమే ఇండోనీషియా, మలేషియా, జాకోస్లావేకియా మున్నగు దేశాలలో అభ్యుదయ కరశక్తులను వ్యతిరేకంగానూ జరిగిన పోరాటాల్లో ప్రధాన పాత్ర నిర్వహించారని వివరించడమంటే తుపాకీ పట్టుకొని కొండల్లోకి పారిపోవడం కాదని. ఆశేష సామాన్య ప్రజలను విప్లవ పోరాటాలను సమాయత్త పరచుటకు పూనుకోవాలని ఇది అతి క్లిష్టమైన గురుతరమైన, బాధ్యత అని. ఇట్టి ప్రధాన బాధ్యతను విద్యార్థులకం స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సభకు పట్టణ కార్మిక నాయకులు శ్రీ కనపర్తి నారయ్య అధ్యక్షత వహించారు.

రాజమండ్రి ప్రాంచి 4 వ తరగతి ఉద్యోగులసంఘ నూతన కార్యవర్గం

రాజమండ్రి, జూలై 21

ప్రభుత్వ నాల్గవతరగతి ఉద్యోగులసంఘం రాజమండ్రి ప్రాంచి సమావేశం రాష్ట్ర సంఘాధ్యక్షులు శ్రీ వి. భద్రయ్య అధ్యక్షతన ఇటీవల జరిగింది ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

గౌరవాధ్యక్షులుగా శ్రీజె. రాజేశ్వరరావు అధ్యక్షులుగా శ్రీ ఎస్. అప్పారావు. అశోకా టేబీ ప్రెసిడెంటుగా శ్రీ ఎం. వీరాజు ఉపాధ్యక్షులుగా శ్రీ జి. సూరన్న, శ్రీ ఆర్. కోదండయ్య. కార్యదర్శిగా శ్రీ వి ఎస్ సుబ్రహ్మణ్యం. సహాయకార్యదర్శిగా శ్రీ మహ్మద్ ముస్తఫా. కోశాధికారిగా శ్రీ డి. వెంకట్రావు మరో ఐదుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

[పి. వి]

మాజీ పార్లమెంటు సభ్యుల మృతికి లోక్‌సభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జూలై 21

లోక్‌సభ మాజీ సభ్యులైన డాక్టర్ డి ఆర్. కేద్కార్, శ్రీ ఎస్. రామశేషయ్యల మృతికి లోక్‌సభ నేడు శ్రద్ధాంజలి ఘటించింది.

శ్రీ కేద్కార్ మొదటి, రెండు పార్లమెంటు సమావేశాలలో సభ్యులుగా వున్నారు. ఆయన తరవాత మహారాష్ట్ర పట్టణాభివృద్ధి మంత్రిగా వున్నారు. శ్రీ రామశేషయ్య మొదట పార్లమెంటులో సభ్యులు, తరవాత ఒరిస్సా ఆరోగ్యమంత్రిగా వున్నారు. ప్రధాని శ్రీమతి గాంధి సభ్యుల మృతికి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులు శ్రీ ఎస్. డి. రంగా, శ్రీ వాజ్‌పాయి, రాదీ రాయ్, శ్రీ ద్వివేది, శ్రీ ఎ. కె. గోపాలన్ ప్రభృతులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ కరుణానిధి ఢిల్లీ పయనం

మద్రాసు, జూలై 21

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేటి ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

రాష్ట్రపతి ఎన్నికను గురించి కాంగ్రెసేతర పార్టీల నాయకులతో అధ్యక్ష-తర్పులు జరుపుతారు.

కార్మిక సంక్షేమ నిధుల ఏర్పాటుకుతమిళనాడు నిర్ణయం

మద్రాసు, జూలై 20

పారిశ్రామిక సంస్థలలో కార్మిక సంక్షేమ నిధులను త్వరలో ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ యం. కరుణానిధి నేడు ప్రకటించారు.

సందర్భంగా రాష్ట్రకార్మికసంస్థ 50వ వార్షికోత్సవాల వారంరోజుల ఉత్సవాలను ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ఈ నిధికివిరాళాలు స్వైచ్ఛికమైన పద్ధతిలో వుంటాయి. యీ పద్ధతికి సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడించబడతాయని శ్రీ కరుణానిధి చెప్పారు.

కార్మికులయొక్క ప్రయోజనాలను ప్రభుత్వం కాపాడుతుందని శ్రీ కరుణానిధి హామీ నిచ్చారు.

అయితే ప్రభుత్వం హింసాత్మక చర్యలు, అన్యాయపు కోర్కెలను సహించదని అన్నారు. రాష్ట్రంలో నిర్మాణాల అభివృద్ధికి ఎలాంటి అంతరాయం కలుగరాదని పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

యజమానులు కార్మికులమధ్య సౌహార్దసంబంధాలు నెలకొల్పేలాగు డి. యం. కె. ప్రభుత్వం చూస్తుందని ఆయన చెప్పారు.

వివాదాలను ఎదిక్కరించడానికి ప్రభుత్వం సరాసరి చర్చలను ప్రోత్సహిస్తుందని ఆయన అన్నారు.

రాజకీయ ప్రయోజనాలకోసం లేక యూనియన్లను విచ్ఛిన్నం చేసే పద్ధతిపట్ల కార్మికుల ప్రయోజనాలకు హాని కలుగుతుందని ఆయన చెప్పారు.

తంజావూరుజిల్లాలోవ్యవసాయోద్యమం విజృంభిస్తోంది అనాంశపేయమైందని ఆయన అన్నారు. గణనీయ పెన్షన్ కమిషన్ సిఫార్సుల మేరకు వేతనాలను స్థిరీకరించే కానూనును ప్రభుత్వం చేయడానికి యిదివరకే నిశ్చయించిందని ఆయన అన్నారు.

నిరుద్యోగానికి త్రోవదీసే కంప్యూటర్ వినియోగ విధానానికి డి. యం. కె. ప్రభుత్వం వ్యతిరేకమని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ మణ్యగం చెప్పారు.

కార్మికులను తొలగించకుండా వుండే ఆటోమేషన్‌ను తాము ఆహ్వానిస్తామనిఆయన చెప్పారు.

కౌఠారి కమిషన్ స్కేళ్లకు ఐక్య ఉద్యమం

నాలుగురాష్ట్రఉపాధ్యాయసంఘాలనిర్ణయం

విజయవాడ, జూలై 22

కౌఠారీ విద్యాకమీషన్ సిఫార్సుచేసిన స్కేళ్ళనుఅమలు జరపాలని ఆలోచిస్తున్నామనే పేరుతో ఒకటిన్నర లక్షలసంఖ్యవున్న ఎలిమెంటరీ సెకండరీ ఉపాధ్యాయుల వేతనాలను పెంచుటలో రాష్ట్రప్రభుత్వం చేస్తున్న విపరీత జాప్యాన్ని ఖండిస్తూ, 1966 డిశంబరులో రాష్ట్ర విద్యాశాఖ ఏర్పాటుచేసిన కౌఠారీ కమిషన్ సెమినార్‌లో ఆమోదించబడిన స్కేళ్ళను రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అంగీకరించి, ప్రకటించాలనిడిమాండు చేస్తూ, వేలాది ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షకు పెట్టవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఆంధ్ర ప్రాంత మండలి నాలుగు రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధుల సంయుక్త సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

గత రెండేళ్ళుగా ఈ స్కేళ్ళ అమలుకు ఉపాధ్యాయ సంఘాలు అడపదడపలుగలిగిన ఉపాధ్యాయ ప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, దాయదారులు. సంక్షుభిత మహాసభల వల్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్లనూ ఎస్. జి. టి.లకు వేతనాలు ప్రకటించి ఉపాధ్యాయులను నిరాశపరిచి పాలించి 'పరిపాలన' విధానాన్ని ప్రభుత్వం చేపట్టడంవల్లనూ ఉపాధ్యాయుల మరోకారి సమస్య ఆందోళనకు పూనుకోవలసిన పరిస్థితి కల్పించిందని ఈ తీర్మానంలో స్పష్టం చేశారు.

1966 డిసెంబరు సెమినార్‌లో ఆమోదించబడిన స్కేళ్ళు హయ్యర్‌గ్రేడు (25 రూపాయలు, సెకండరీగ్రేడు రు 150-250, పట్టు లైసెన్సుడ్ గ్రాడ్యుయేట్లు రు. 250-400, పోస్టు గ్రాడ్యుయేట్లు రు. 300-600 స్కూల్ టీచర్ పొందాలి కిన్నాలని పాట్టు కమిషన్ స్థాయిలోపట్టి హైస్కూళ్ల ప్రధానోపాధ్యాయులు నడకు వ్యవసాయ కార్మికసంఘ నాయకుడు స్కేలు, డి. ఎ. లు ఇవ్వాలి. స్కేలులోని మాగ్నిటూడు 15 ఏళ్ళ సర్వీసులో చేరుటకు వీలుండాలి. కిన వంకు నుండి టీచర్లకు పెన్షన్ గ్రేడు స్కేలు ఇవ్వాలి.

ఈ నెల 20వ తేదీన విజయవాడ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రజిష్టర్డు) కు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జరిగిన సుదీర్ఘ చర్చలలో వేలాది టీచర్ల వేతనాల పెంపుదలకు సమైక్యంగా కృషి చేయవలసిన మహత్తర బాధ్యతను స్వీకరించేందుకు ప్రతినిధులు తమ సంసిద్ధతను తెలియజేశారు.

ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వ, సమాజ దృష్టికి తెచ్చేందుకుగాను ఉపాధ్యాయుల సంయుక్త సమావేశాలను ఏర్పాటుచేయాలనియుఖ్యమంత్రికి పెట్రిగ్రాములివ్వాలని ఈ సమావేశంలో తీర్మానించారు.

జూలై 31న జిల్లా కేంద్రాలలో, ఆగస్టు 1వ తేదీన తాలూకా సమితి కేంద్రాలలో, ఆగస్టు 2వ తేదీన పెంటపు-హైస్కూలు స్థాయిలోనూ ఎలిమెంటరీ సెకండరీ స్కూలు టీచర్ల సంయుక్త సమావేశాలు జరిపి పై కోర్కెమీద తీర్మానాలుచేసి ముఖ్యమంత్రికి పంపాలని పై తీర్మానంలో వున్నది.

ఈ సమావేశంలో పాల్గొన్న నాలుగు ఉపాధ్యాయ సంఘాలు ఇంతవరకు ఎవరికి వారే ఇచ్చిన ఆందోళన కార్యక్రమాలకు బదులుగా ఇప్పుడు సంయుక్తంగా ఈనాడుగల సంఘాలు ఇచ్చిన కార్యక్రమాన్ని సమైక్యంగా అమలు జరపాలని అరోసంఘాలను ఉపాధ్యాయులను కోరుతూ తీర్మానించడమైనది.

నిరాశ ప్రాతిపదికపై సమైక్యతవల్లనే సమిష్టి వేతనాల పెంపుదలను సాధించేందుకు ఆగస్టు 25వ తేదీన విజయవాడలో రాష్ట్రస్థాయి ఉపాధ్యాయసంఘాల సదస్సును ఏర్పాటు చేసి, ప్రత్యక్ష దర్శకు పండంచిన కార్యక్రమాన్ని రూపొందించాలని ఈ సమావేశం నిర్ణయించి, ఈ బాధ్యత తమ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తికి అప్పగించడమైనది. ఈ సదస్సులో పాల్గొన దలచిన సంఘాల బాధ్యులు శ్రీ శ్రీరామమూర్తిగారితో వారి ఆఫీసు చిరునామాను ఉత్తర ప్రత్యుత్తరాలు జరపవల్సిని తెలియ చేసుకుమైనదిగా సమావేశంతరువాత ఉపాధ్యాయ ప్రతినిధులు గూడా ఆగస్టు 3 సదస్సుకు ఆహ్వానించబడ గలరు.

ఉప్పుసంచుని బంజరు భూమిని పేదలకు పట్టాకివ్వాలి

కాకినాడతాలూకాకౌలు వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి

కాక

గుజ్జాదీపతులకే ఆర్థిక సహాయం

లైసెన్సింగ్ దర్యాప్తు కమిటీ నివేదిక వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 21

1956 నుంచి 1966 వరకు ఆర్థిక సంస్థలనుంచి అందిన ఆర్థిక సహాయంలో పెద్ద పెద్ద పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేకించి బిర్లాలకు ఎక్కువ మొత్తం అందిందని పారిశ్రామిక లైసెన్సింగ్ విధాన దర్యాప్తు కమిటీ తెలిపింది.

ఈ కమిటీ వేదికను పారిశ్రామిక కాలవృద్ధి మంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీఅహ్మద్ నేడు పార్లమెంటుకు సమర్పించారు.

ఈ కమిటీ అధ్యక్షుడు శ్రీ యస్. దత్తు. కమిటీ సభ్యులు శ్రీయుతులు హెచ్.కె. వరంజపేటు, యస్. మోహన్‌కుమార్ మంగళంలు.

సంఖ్య ఎత్తుత్తులకు సంబంధించిన లైసెన్సులలో అత్యధికభాగం గుత్తపెట్టుబడిదారుల కంపెనీలకు లభించాయని ఆ నివేదిక వెల్లడించింది.

లైసెన్సుల వినియోగం, ఆర్థిక సహాయం వినియోగం విషయంలో పూర్తి సహకారం లేదని ఆరోపించగా కొన్ని ఆర్థిక సంస్థల తీరును పరిశీలించిన పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం దర్యాప్తు కమిటీ తన నివేదికలో ఆ ఆరోపణను తిరస్కరించింది.

ప్రయివేటు రంగంలో పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, క్రమబద్ధంచేసేందుకు, నడిపేందుకు యీరెండు అంశాలు ప్రభుత్వానికి అవసరంగావుంటాయి.

ఆర్థికాభివృద్ధి కారణాన్ని కేంద్రీకృతంచేయడం, గుత్తధోరణులను అరికట్టడానికి లైసెన్సింగ్ అధికారులను ఏలాంటి ఆజ్ఞలు మార్చలేదని ఆ నివేదిక తెలిపింది.

ఆర్థికాభివృద్ధిని కేంద్రీకృతం చేయడం విరోధించడమేగాక మొదటినుండిలైసెన్సింగ్ విధానానికి ప్రణాళిక బద్ధమైన ఆర్థికా అభివృద్ధిని అంగీకరించడం జరిగిందని నివేదిక తెలిపింది.

లైసెన్సింగ్ పద్ధతిపట్ల ప్రణాళికలవ్యాప్తి పరిశ్రమల అభివృద్ధి సాధ్యపడదని నివేదిక తెలిపింది, ప్రణాళిక లక్ష్యంలో స్పష్టత లేకపోవడం, ఉత్పత్తి సాధించడంలో ఇబ్బందులు, విధిత పరిశ్రమల మధ్య ఆయా విధానాలలోవున్న ప్రాధాన్యతను సూచించడంలో ప్రణాళికాధికారులు విఫలంకావడం, వనరుల కొరత, సరిగా పనిచేసే పరిశ్రమల పథకాలు లేకపోవడం లైసెన్సింగ్ పద్ధతి విఫలం కావడానికి దారితీశాయి.

ప్రాంతాలవారీ పంపిణీ విషయంలో లైసెన్సింగ్ పద్ధతి పరిమితంగానే పనిచేసింది.

దీర్ఘకాలిక పద్ధతిపై ప్రధాన పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి పరిశ్రమల పథకాలు సిద్ధం చేసినచో పరిశ్రమలను ప్రాంతాలవారీ పంపిణీచేసే విధానానికి మార్గం సుగమం చేయగలదు.

పారిశ్రామికంగా వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించే విషయంలో లైసెన్సింగ్ అధికారులు ఆ యా కాలాలలో అసహకార వ్యక్తం చేసినట్లు కమిటీ తన పరిశీలనలో తెలిపింది.

అలాంటి రాష్ట్రాలలో పరిశ్రమలు స్థాపించడానికి యీ పరిస్థితులు దోహదపడినట్లు నివేదిక తెలిపింది.

పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలలో పరిశ్రమలు స్థాపించాలని వచ్చిన ఎదకాలలో కొన్నిటికి లైసెన్సులు యివ్వగా అవి యింత వరకు స్థాపించబడలేదని నివేదిక తెలిపింది.

చక్కెర పరిశ్రమల విషయంలో లీచ రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొని మంచి స్థలాలను ఎన్నుకోవాలనే సమస్యను అధిగమించడం జరిగింది. ఆలాంటి ఒత్తిళ్లు అవసరంకంటె హెచ్చుగా లైసెన్సింగ్ విధానాన్ని అమలు పరచడానికి ఎక్కువ రాష్ట్రాల కోర్కెను సంతృప్తి చేయవలసిన అవసరానికి దారితీసింది. షెడ్యూలు 'ఏ' లో పొందుపరచినట్లు పబ్లిక్‌రంగంలో పరిశ్రమలు పెరగకపోవడానికి లైసెన్సింగ్ విధానం కారణంకాదు. కారణం యింకొకటి. దానినే సహకార రంగాన్ని అభివృద్ధి చేయడానికి సాయపడలేదని చెప్పవచ్చు.

లైసెన్సింగ్ పద్ధతిలో ఉన్న అవధులే మౌలిక విషయాలను సాధించడంలో చేసే ప్రయత్నం హర్షించదగినట్లులేదు. అవసరం లేని పరిశ్రమలకు లైసెన్సులు యివ్వడం జరిగింది. అధికారవర్గాలు, ధనికవర్గాలు తమ సంస్థలను పొందడంలో కృతకృత్యమైనాయి

లైసెన్సులిచ్చే పద్ధతి క్రమబద్ధంగాలేదు. దీర్ఘకాలంగా లైసెన్సులపై ఎలాంటిపర్యవేక్షణలేకుండా అవుతు జడపడుండా వుంది. అదేసమయంలో అవకాశాలులేక లైసెన్సులు తిరస్కరించినవారు లేకపోలేదని నివేదిక తెలిపింది.

పట్టణ ఆస్తులపై పరిమిత సమస్య పరిశీలన

శ్రీ సేఠీ సమాధానం

న్యూఢిల్లీ, జూలై 21

పట్టణ ఆస్తులపై పరిమితి విధించి సమస్యకు సంబంధించిన అంశాలన్నింటినీ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్‌సభలో శ్రీ.యస్. యం. పెరియ ప్రశ్నకు సమాధానంగా ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. సి. సేఠీ సమాధాన మివ్వగా.

అపోలో సెలవు

మద్రాసు, జూలై 21

చంద్రునిపై మానవుడు కాలానినందుకు ఉత్సవాలు జరుపుకునే నిమిత్తం నేడు మద్రాసులోని కొన్ని కాలేజీలు సెలవు ప్రకటించాయి. నేడేసారి ఆర్యభట్ట వ్యాఖ్యానాలు వినేందుకు ఈ సౌకర్యం కల్పించబడింది.

రాష్ట్రపతి ఎన్నికకు ప్రధాన పోటీదారులు

న్యూఢిల్లీ, జూలై 21

రాష్ట్రపతి ఎన్నికకు ప్రధాన పోటీదారులుగా రింగంలో కాంగ్రెస్ అభ్యర్థి లోక్‌సభ స్పీకర్ శ్రీ యస్. సంజీవరెడ్డి కాబోయే రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి వున్నారు.

శ్రీ సంజీవరెడ్డి పేరును ప్రతిపాదించి బలపరచిన వారిలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప హోంమంత్రి శ్రీ చవన్, మాజీ ఉపప్రధాని శ్రీ మురార్జీ, శ్రీ కామరాజ్‌వంటి ప్రముఖులు వున్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఎంపికవల్ల ప్రధాని సమక్షంగా లేనివిషయం పాఠకులకు తెలిసిన విషయమే.

శ్రీ గిరి అభ్యర్థిత్వాన్ని బి. కె. డి, యస్. యస్. పి, పార్టీలు, పార్లమెంటులో ఇండిపెండెంటు సభ్యులు ప్రతిపాదించి బలపరిచారు.

శ్రీ గిరి 1967 లో కాంగ్రెస్ టికెట్టుపై ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనారు. డాక్టరు జాకీర్ హుస్సేన్ మరణించిన అనంతరం రాష్ట్రపతిగా వ్యవహరిస్తారు. అదే సంవత్సరం లోక్‌సభ స్పీకర్‌గా శ్రీ సంజీవరెడ్డి ఎన్నికైనారు. తమ తమ పదవులకు రాజీనామాచేసి వీరు ప్రచార కార్యక్రమాలు చేపట్టారు.

1952 నుండి రాష్ట్రపతి పదవికి పోటీ చేస్తూ ప్రతిసారి ఓడిపోతున్న శ్రీ హరిరామ్ [హర్యానా] కూడా నామినేషన్ దాఖలు చేశారు. ఈ విధంగా ప్రస్తుతానికి ఐదుగురు అభ్యర్థులు రంగంలో వున్నారు.

నామినేషన్లు దాఖలుచేసే చివరి రోజు జూలై 24.

రాష్ట్రపతి పదవికి పోటీచేయ వలసిందిగా కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశముఖ్‌ను స్వతంత్రపార్టీ కోరుతున్నది. ఢిల్లీలో టెలివిజన్లలో ప్రదర్శిస్తాడు.

నెహ్రూ దృష్టిలో చంద్రుడంటే....

న్యూఢిల్లీ, జూలై 21

చందమామపై ఒక్కొక్కళ్లకు ఒక్కో విధమైన మధురభావం వుంది.

పైయిల్లో వున్నప్పుడు బాలిని తనకు ఆదర్శమిత్రుడని జవహర్‌లాల్ నెహ్రూ అభివర్ణించారు.

కీలకస్తున్న చంద్రుని కళలను జవహర్‌లాల్ నెహ్రూ కవితా ధోరణిలో పోల్చుతున్న మానవజీవితంలో పోల్చారు.

జవహర్‌లాల్ నెహ్రూ అహమ్మద్ నగర్ కోటలో జైల్లో వున్నప్పుడు రాసిన "డిస్కవరీ ఆఫ్ ఇండియా"లో చంద్రుని గురించి ఇలా వర్ణించారు;

జైల్లో వున్నప్పుడు నేస్తం కూడిన చందమామ నాకు అత్యంత నన్ని హితుడుగా దగ్గరయ్యాడు. ప్రపంచ ప్రేమకు ప్రతిబింబం. మానవ జీవితంలో కష్టసుఖాలవలె, వెలుగు తమోవాద వీరటిలాగా, చావు తరువాత పునర్జన్మాలలాగా చంద్రుని కళలు ఎల్లకాలం మారుతూనే వున్నాయి. ఇంకా అడేవిధంగా, చంద్రుని వివిధ కళల్ని, అమర సంస్థలో చంద్రుని మార్పులు అర్ధరాత్రి చంద్రుని పండు వెన్నెల, తరువాత అంతకంతకు దృగ్గోచరమై, మరుసటి రోజు ప్రభాతానికి అదిగా వినీలాకాశంలో విహరించే దృగ్దర్శనపు చిహ్నాలను నేను రికార్డు చేశాను.

అంగారక గ్రహానికి అమెరికా సన్నాహం

పారిస్, జూలై 21

1980 లో మానవులతో అంగారక గ్రహానికి నౌకను ఎంపాలని అమెరికా పథకం చేసుకున్నది. అపోలో 11 విజయం వల్ల ఈ పథకం యింకా త్వరితగతిని పూర్తి అవుతుందని పి. టి. ఐ. విలేకరి తెలుపుతున్నారు.

చంద్రునినీడ నడకపై చలనచిత్రం

న్యూఢిల్లీ, జూలై 21

చంద్రునిపై అంతరిక్ష యాత్రికులు చేసిన విభ్రమ విన్యాసాలపై చలనచిత్రాన్ని రేపు ఢిల్లీలో టెలివిజన్లలో ప్రదర్శిస్తారు.

పార్లమెంటు సభ్యుల వేతనాల పెంపుకు బిల్లు

లోక్‌సభలో ప్రతిపక్షాల వ్యతిరేకత

న్యూఢిల్లీ, జూలై 21

పార్లమెంటు సభ్యుల వేతనాలను, భత్యాలను సవరించే బిల్లును నేటి లోక్‌సభలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్య ప్రవేశపెట్టారు.

బిల్లును ప్రవేశపెడుతుండగా ప్రతిపక్ష సభ్యులు తమ వ్యతిరేకతను వ్యక్తంచేశారు.

ఈ బిల్లువలన పార్లమెంటు సభ్యుని దినభత్యం రు. 51 లకు పెరుగుతుంది. ప్రస్తుతం రు. 31 లను పొందుతున్నారు.

మొదటి తరగతి రైల్వేఛార్జికి, విమాన ప్రయాణపు ఛార్జికి మధ్యనుండే వ్యత్యాసాన్ని పార్లమెంటు సభ్యులకు చెలించడం ద్వారా విమానాలలో ప్రయాణించే అవకాశాన్ని పొందుతారు.

వేతనాలు భత్యాలపై నియమించిన కమిటీ సమర్పించిన నివేదికపై ప్రాతిపదికపై బిల్లును తీసుకవచ్చారు.

శ్రీ బెనర్జీ విమర్శ

ప్రభుత్వోద్యోగులకు అవసర ప్రాతిపదికపై కనీస వేతనాలను పెంచడానికి సిద్ధంగాక పార్లమెంటు సభ్యుల వేతనాలను పెంచడం ప్రజుత్వానికి న్యాయసమ్మతమేనా అని కమ్యూనిస్టు ఎక్ సభ్యుడు శ్రీ యస్. యం. బెనర్జీ విమర్శించారు.

పార్లమెంటు సభ్యుల వేతనాలను, భత్యాలను పెంచడానికి చదువుగా రచనాకా పోస్టర్ లాంటి సొకర్యాలను విస్తృతం చేయాలని శ్రీ గోయల్ చెప్పారు.

బిల్లును ప్రవేశపెట్టడానికి శ్రీయుతులు జార్జి ఫెర్నాండెజ్, మధు దండావతే (యస్ యస్.పి.), అర్. ఉమానాథ్(మార్క్సిస్టు)లు తమ వ్యతిరేకతను తెలిపారు.

సభ ఆదేశాన్ని ఈ బిల్లుపాలి అంశాలు ఉల్లంఘిస్తున్నాయని శ్రీ ఉమానాథ్ తీసుకవచ్చిన పాయింటు ఆఫ్ ఆర్డరును సభాధ్యక్ష స్థానంలో శ్రీ గడి లింగన్నగౌడ్ ఆమోదించడంతో వాగ్వివాదం జరిగింది.

మాస్కో టెలివిజన్‌చే అపోలో చిత్రాలు ప్రసారం

మాస్కో, జూలై 21

అపోలో వ్యోమగాములు చంద్రునిపై నడిచిన దృశ్యాలను మాస్కో టెలివిజన్ నేడు ఏడు నిమిషాలపాటు ప్రసారం చేసింది.

బ్రెజ్నెవ్ సందేశం

వార్సా, జూలై 21

అపోలో 11 చంద్రయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నానని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు బ్రెజ్నెవ్ అమెరికా రాయబారితో అన్నారు.

"ఆర్మ్‌స్ట్రాంగ్‌ను పెళ్ళాడటం నా మధురక్షణం"

ఆనంద డోలికలో ఆర్మ్‌స్ట్రాంగ్ సతీమణి వ్యాఖ్య

హెస్టన్, జూలై 21

తన భర్త ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రునిపై నడవడం నా జీవితంలో అత్యంత ముఖ్యమైన మధురక్షణంగాదని,అలాంటివ్యక్తిని భర్తగా పొందడమే మధురక్షణమని, ఆర్మ్‌స్ట్రాంగ్ సతీమణి జెనెట్ ఆర్మ్‌స్ట్రాంగ్ ఆనందాతిశయంతో వ్యాఖ్యానించారు.

ఆర్మ్‌స్ట్రాంగ్, అతనిసహచరుడు ఆల్డ్రిన్ చంద్రుని మీద సురక్షితంగా దిగారన్న వార్త వచ్చిన రెండు గంటల అనంతరం విలేకర్లు ఆమె ఇంటిముందు సోగయ్యారు.

"నేను ఇంట్లోనుండి చంద్రమండలంపై వున్న బ్రెజ్నను చూసూ వారి విన్యాసాలను తిలకిస్తున్నాను ఇది అద్భుతం" అనిఆమె పేర్కొంది.

"నా భర్త పట్ల ఏ విధమైన అందోళన అక్కర్లేదు" అని ఆమె పేర్కొంది

వ్యోమగాముల కుటుంబాలసంతోషం

హెస్టన్, జూలై 21

తమ భర్తలు ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్ చంద్రునిపై నడయాడటం వారి భార్యలు టెలివిజన్‌లోచూచి నమ్మలేక పోయారట.

చంద్రునిపై ఆర్మ్‌స్ట్రాంగ్ కాలిడగానే "అది ఒక పెద్ద అడుగు" అని అనగ వారు సంతోషం పట్టలేక వర్ణించింది.

కాలి బూట్లు చంద్రధూళిలో మునుకు పోతున్నాయని ఆర్మ్‌స్ట్రాంగ్ తెలుపగానే "చంద్రమండలంలోని స్వాధీనం సమగ్రంగా పరిశీలించాలి" అని ఆమె సలహా యిచ్చింది.

చైనాలో అపోలో వార్తల సెన్సార్

హాంకాంగు, జూలై 21

అమెరికా వ్యోమగాములు జరిపిన సాహస యాత్ర గురించి చైనావలసిన యింతవరకూ తెలియనే తెలియదు.

రేడియో ప్రసారాలపై వాస్తవాలతో అదుపుపుంచే అధికారులు అపోలో వ్యోమగాములు చంద్రునిపై నడయాడి వచ్చిన యాత్రికులు చెప్పుతున్నారు.

చంద్రునిపై లూనా—15

(1వ పేజీ తరువాయి)

నుండి అమెరికా ప్రయోగించిన అపోలో-11 కి దీటుగా అడ్డు రావచ్చునని వారు భయపడ్డారు.

చంద్రుని కక్ష్యలో తిరుగుతున్న లూనా-15 చంద్రకక్ష్యనుండి విడివడేందుకు భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 9-18 గంటలకు ఇంజన్ ప్రేల్చి చంద్రుని ప్రయాణం సాగించి, తండ్రి ఉపరితలాన్ని చేరుకున్నది.

లూనా - 15 కార్యక్రమం భారతీయ కాలమానం ప్రకారం 9-17 నిమిషాలకు ముగిసిందని టాస్ తెలియచేసింది చంద్రుని చేరుకునేందుకు ఎంతవేగంతో లూనా - 15 ప్రయాణం చేసింది. టాస్ తెలియచేయలేదు. లూనా-15 గంటకు 4800కిలోమీటర్ల వేగంతో చంద్రుని చేరుకున్నదని బ్రిటన్‌లోని జోడెల్ బ్యాంక్ పరిశోధన కార్యాలయం ప్రకటించింది.

లూనా - 15, అమెరికా అంతరిక్ష యాత్రికులుండే కొన్ని దినాలకు సేకరించిందని జోడెల్ బ్యాంక్ ప్రకటించింది.

ఇంతకుముందు సోవియట్ ప్రయోగించిన చంద్ర ఉపగ్రహాలకు లూనా - 15 భిన్నమైనదని, కక్షలుమార్చుచూచూ లూనా-15చంద్రునిపై దిగాలనది టాస్ ప్రకటించింది.

చంద్రుని చుట్టూ లూనా - 15 జరిపిన 52 ప్రదక్షిణలు సందర్భంగా రెండుసార్లు కక్ష్యను మార్చటం జరిగింది మొదటిసారిగా చంద్రునికి60మైళ్ళదూరంలో లూనా 15మైళ్ల మిస్తున్నప్పుడు కక్ష్యనుమార్చారు. తరువాత చంద్రునికి 10 మైళ్ళ దూరంలో లూనా- 15 వున్నప్పుడు మరొకసారి కక్ష్యను మార్చడం జరిగింది. లూనా-15 లో కొత్త నావిగేషన్ ఆటోమేటిక్ విధానాలు వున్నాయని టాస్ తెలియజేసింది.

తాజా వార్తలు

బోర్డర్‌బ్యాంక్, జూలై 21

భారతీయ కాలమాన ప్రకారం నేటి రాత్రి 9 20 గంటలకు సోవియట్ ప్రయోగించిన మానవ రహిత అంతరిక నౌక లూనా-15 చంద్రోపరితలంపై దిగింది.

ఇది దిగిన ప్రదేశం అపోలో చంద్రకక్షం దిగిన "ప్రశాంత సముద్రానికి" 500 మైళ్ళ దూరంలోని "సంక్షోభ సముద్రం"లో వుందని బోర్డర్ బ్యాంకు ప్రకటించింది.

ఈ నౌక అపోలో చంద్రకక్షం చంద్రునిపై దిగిన 19 గంటల 33 నిమిషాల తరువాత దిగింది.

లూనా - 15 "రివర్స్" రాకెట్ రాత్రి 9-16 గంటలకు ప్రేలిందనీ 9 20 గంటలకు దానికుండి వచ్చే సంకేతాలు నిలిచిపోయాయని తెలియచేసింది.

లూనానుండి వచ్చిన చివరి సంకేతాలవల్ల అది సాఫీగా దిగిందని తెలియ వచ్చిందని బ్రెడ్ రెడ్డన్ లోవెల్ అన్నారు.

లూనా కక్ష్య అపోలో కమాండ్ నౌక కక్ష్యను ఆరగంట కొకసారి దాటుతున్న ఎన్నోసార్లు దాటిందనీ అయినప్పటికి అపోలోను పరిశీలించేందుకు సరియైన సమయం దానికి లభించలేదని ఆయన అన్నారు.

సోవియట్ లూనాను వారంరోజుల క్రితం ప్రయోగించిన విషయం పాఠకులకు విదితమే. చంద్రుని చుట్టు అది నాలుగురోజుల నుండి 50 సార్లు తిరిగింది.

లూనా 15 ను జూలై 13 న ప్రయోగించినప్పుడు అది చంద్రునిపైగల మట్టి మచ్చను తీసుకరాగలదని మాస్కోలోని అనధికార పరిశీలకులు వ్యాఖ్యానించారు.

చంద్ర శిలలతో ఇది తిరిగి మామికి వస్తుందా అని లోవెల్‌ను ప్రశ్నించగా ఇది అమెరికన్‌నౌక అపోలోకన్నా త్వరితంగా భూమిని చేరుకునే అవకాశాలున్నాయని, ఎందుచేతనంటే అపోలో హుదిరిగా అనుసంధానం గావించవలసిన తతంగమంతా దీనికి అవసరంలేదని ఆయన అన్నారు.

లూనా - 15 చంద్రుని పై అడుగు పెడుతుం ఏమంత కష్టభూయిష్ఠమైన విషయం కాదు, దాని నిర్మాణం లూనా - 15 చంద్రుని పై పూర్తిగా పరిశోధించిందని కాదు అని వెర్నాడ్ లోవెల్ పేర్కొన్నారు.

పేల్చడానికి అనువుగా ఏర్పాట్లు చేయబడ్డాయి

అపోలో-11 పేర్చిన తరువాత కమాండ్ షిప్‌లో ఒక ద్వారం ఏర్పాటుచేశారు. దీనిని మీరు పెకలించి తెరవవచ్చు. త్వరగా అంటుకునే ప్రమాదంవున్న వస్తువులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయబడ్డాయి 20,500 సార్ల ఒక పుస్తకం ప్రకారం ఇంజనును ప్రత్యేకంగా రూపొందించడం జరిగింది చంద్రకక్ష్యలోకి పోవుటకు దిగడానికి, కక్ష్యనుండి బయటపడడానికి దశ మార్చడానికి ఇది సహాయపడుతుంది.

లూనారోమాడ్యూల్: లూనార్ మాడ్యూల్‌కు 41 మిలియన్ డాలర్లు ఖర్చు అయింది. సాధారణంగా ఆకారంలో పక్షుపాత లూనార్ మాడ్యూల్. పరిధి మిద్దెన్న కమాండ్ షిప్‌నుండి నీల్ ఆర్మ్‌స్ట్రాంగును, ఎడ్విన్ ఆల్డ్రిన్‌ను చంద్రోపరితలంపై దింపడానికి ఉపకరిస్తుంది.

దీనిలో రెండు భాగాలున్నాయి అరోహణ పట్టం : అరోహణపట్టంలో ఇంధనం నిల్వ గల టాంకులతో. వీటిని తగ్గించడానికి పేల్చే రాకెట్లతో చంద్రునిమీద దింపుతుంది.

అవరోహణపట్టం: అవరోహణపట్టంలో అంతరిక్ష యాత్రికులతో ఇంధనమున్న గది విభాగం. ఈ ఇంజను చంద్రోపరితలంపై ఈ గదిని కమాండ్‌షిప్ దిశగా వెళ్ళడానికి పేల్చబడుతుంది నిబ్బరమైనవి ఇది 2[illegible] అడుగుల పొడవు వుంటుంది నాలుగు రాకెట్ అగ్రభాగాలవున్న అపోలో నౌకనుండి ఇది 303 అడుగుల పొడవువుంది. కాలిఫోర్నియా రాకెట్ విద్యుంతడానికి 185 లక్షల డాలర్లు ఖర్చు అయింది. ఇంతవరకు ఇంత కష్టతరమైన రాకెట్‌ను ప్రయోగించలేదు.

కార్మిక సహాయ పథకాలకు అదనపు కేటాయింపులు

చతుర్థ ప్రణాళికలో; రాజ్యసభలో ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, జూలై 22

సమాజంలోని కార్మిక వర్గాలకు మేలయ్యే పథకాలకు చతుర్థ ప్రణాళికలో ఎక్కువగా నిధులను కేటాయించటం జరుగుతుందని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

వీరైనంతవరకు ప్రాంతీయ అసమానతలను, ప్రజల ఆర్థిక అసమానతలను తొలగించటానికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఆమె తెలియజేశారు.

ఆర్థికశాఖను చేపట్టిన తరువాత మొదటి సారిగా సభలో సభ్యుల ప్రశ్నలకుసమాధానం చెపుతూ ప్రధాని పై విషయాలను తెలియజేశారు.

అభివృద్ధిచెందుతున్న, అభివృద్ధి చెందిన దేశాలలోకంటే భారతదేశంలో పేదవర్గాల మధ్య ఆర్థిక అసమానతలు ఎక్కువగావున్నాయన్న విషయం నిజంకాదని ఆమె తెలియజేశారు.

కొన్ని పదకాలు అమలుపరచడంవల్ల కొన్ని వర్గాలు లాభాలు పొందుతాయని, కాని అభివృద్ధి ప్రణాళికలవల్ల సమాజంలోని అన్నివర్గాలు లాభాలు పొందగలవని ప్రధాని తెలియజేశారు

అంతకుముందు శ్రీ మహావీర్‌సింగ్‌వర్మ అడిగిన ప్రశ్నకు ఆర్థికశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. సి. సేఠీ సమాధానం చెప్పుతూ 1965-66 కంటె 1966 67 లో తలసరి ఆదాయం తగ్గిపోయిందన్నారు. కరువు పరిస్థితులు ఏర్పడటం మూలంగా తలసరి ఆదాయం తగ్గిందని ఆయన చెప్పారు.

1967-68 లో తలసరి ఆదాయం 8.2 శాతం పెరిగినట్లు రికార్డయిందని ఆయన చెప్పారు.

శ్రీసేఠీ రాజ్యసభకు అందజేసినవివేదికలో వార్షిక జాతీయ తలసరి ఆదాయం క్రింద విధంగా ఇంది.

ప్రస్తుత ధరలప్రకారం		తలసరి ఆదాయం
1964/65	—	రు. 420 2
1965/66	—	రు. 420.5
1966/67	—	రు. 471.2
1967/68	—	రు. 542.9

1960 - 61 ధరల ప్రకారం తలసరి ఆదాయం.

1964/65	—	రు. 333.6
1965/66	—	రు. 307.3
1966/67	—	రు. 302.4
1967/68	—	రు. 321.3

జాతీయకరణపై సుప్రీం కోర్టు స్టే

[1 వ పేజీ తరువాయి]

ప్రతివిద్యం వహించవలసిందిగా బి. యస్. టి. యు. సి. తనకు ఆ దేశం యిచ్చినట్లు కేంద్ర న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె సేన్ పిటిషన్ దాఖలు చేశారు.

సుప్రీం కోర్టు ఏ ఉత్తరువు యిచ్చినా దాని ప్రత్యక్ష ప్రభావానికి లోనయ్యేసమాచారం 30 వేలమంది సభ్యులుగల అఖిల భారత బ్యాంకి ఉద్యోగుల సంఘానికి ప్రాతినిధ్యం వహిస్తూ వాదించడానికి శ్రీమోహన్‌కుమార మంగళం హాజరయ్యారు.

ఆగస్టు 11న జరిగే విచారణ సందర్భంగా యీ సమస్యపై వాదించేవారుకాని, జోక్యం చేసుకునే వారు కాని తమ ఎత్రాలతోవాదు సిద్ధంగావుండాలని సుప్రీంకోర్టుఆదేశించింది.

రాజ్యాంగం 123 వ నిబంధనలోని "ఎరిస్టిక్యులు" అనగా ఆదరణలో పరిశీలన. అందుచేత ఆర్డినెన్సు జారీచేసే హక్కు ప్రభుత్వానికి వుందా. లేదా అన్న విషయం ప్రశ్నించేందుకు కోర్టుకు ఎట్టి ప్రమేయం లేదు అని ప్రభుత్వం తరపున అటార్నీ జనరల్ శ్రీ నిరేన్‌డే అన్నారు.

నిర్ధారకహక్కు ప్రభుత్వానిదే

ప్రజాస్వామ్యంలో పాలక పార్టీ చేతిలో నిర్ణయించుకునే హక్కువుందనీ, ప్రభుత్వం చేసిన విధానాన్నిర్ణయం ఆ హక్కును అమలు జరపడినేనని డే అన్నారు.

ఏ ప్రభుత్వ నిర్ణయం అయినా, అది సరియైనదా, కాదా అని ప్రశ్నించే సమస్య లేదనీ, అందుచేత బహిరంగ పరిశీలన జరిపే సమస్యే లేదనీ అన్నారు.

ప్రభుత్వం కొంచరపడకుండా రెండు రోజుల వ్యవధి, బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి వుండాల్సిందనే వాదనను పేర్కొనాని, ప్రభుత్వం సరిగా యిదే పరిస్థితి ఎదురుకావాలని వాంఛించిందని అన్నారు ఇంకా ఆలస్యం చేసినట్లయితే, సూర్యాట్టులో పట్టాబ్యాపారం జరుగుతుందని ప్రభుత్వం భయపడినట్లు ఆయన చెప్పారు.

ప్రత్యామ్నాయ పట్టం తీసుకవచ్చేందుకు రాష్ట్రపతికి అధికారం వుందా అని అటార్నీ జనరల్ న్యాయమూర్తి అడిగారు.

పార్లమెంటు సమావేశం జరగనప్పుడు, రాజ్యాంగ సూత్రం 123 క్రింద పట్టం తీసుకు రావడానికి రాష్ట్రపతికి ఎత్యేక అధికారంకలదని అటార్నీ జనరల్ చెప్పారు. పార్లమెంటు చర్య వలనే, యీ ఆర్డినెన్సుకు కూడా సమానమైన అధికారం వుంది.

రిట్ దరఖాస్తులను దాఖలు చేయడానికి అమోదించడం రాజ్యాంగం 745 సూత్రాన్ని ఉల్లంఘించడమేనని, రాష్ట్రపతికి పంపుడలు యిచ్చే సలహాలపై ఏ కోర్టులోను విచారణ జరపరాదని తెలిపారు.

బ్యాంకుల జాతీయకరణపై జారీచేసిన ఆర్డినెన్సు విషయంలో ప్రధానమంత్రి సంబంధించిన రాష్ట్రపతి వ్యవహరించారని, ఆ సలహాను కోర్టులో దాఖలు చేయరాదని అటార్నీ జనరల్ చెప్పారు.

రాష్ట్రపతికి ప్రత్యేక శాసన అధికారాలు కలవని విరేన్‌డే చెప్పినదానిపై పార్లమెంటు అమోదించిన పట్టం కోర్టు న్యాయపరిధికి లోబడివుంటుందనీ, అందుచే ఆర్డినెన్సుపై మాత్రం కోర్టు అభిప్రాయం ఎలా వుందో చెప్పరాదనీ కోర్టు ప్రశ్నించింది

రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లుగా హక్కుచేయ పార్లమెంటు చట్టాలు కూడా చేయబడుతాయనీ రాష్ట్రపతి ఆదేశిస్తే యీ ఆర్డినెన్సు రద్దుచేయకూడదని అంచుపత కోర్టు వివరణ జరిపినదనీ అన్నారు.

పాక్ ప్రభుత్వానికి శ్రీ ఉస్మానీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూలై 22

బహ్యా కక్షుల అర్థిక రాజకీయ లక్ష్యం కొనసాగించుటకు దుష్టశక్తులు వుంటే ప్రాంతీయ సహకార ప్రయత్నాలను అడ్డుకోవలసిందని పాకిస్థాన్ నేషనల్ అవామీ పార్టీ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ వలీఖాన్ ఉస్మానీ పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ ఉస్మానీ ఇటీవల ఒక పత్రికాప్రకటన చేస్తూ పాకిస్థాన్ సంబంధాలు మెరుగుపడడానికి సామ్రాజ్యవాద శక్తులు అడ్డు వస్తున్నాయన్నారు.

ప్రాంతీయ సహకారానికి ప్రతిపాదనలు ఇరాన్, టర్కీ, పాకిస్థాన్ అనే మూడు దేశాలు అంగీకరించాయన్నారు.

గొరికెపూడి జోసెఫ్ మృతికి యల్లమందా రెడ్డి సంతాపం

విజయవాడ, జూలై 21

గుంటూరుజిల్లా వ్యవసాయకార్మిక సంఘ నాయకులు కమ్యూనిస్టు నాయకులు శ్రీ గొరికెపూడిజోసెఫ్ మృతికి సంతాపం తెలియచేస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ డి. యల్లమందా రెడ్డి నేడొక ప్రకటన విడుదల చేశారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా తెలియ జేశారు.

గుంటూరుజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీ గొరికెపూడి 5 గారు గతరాత్రి మరణించారని తెలుసుకొని తీవ్ర విచారాన్ని ప్రకటిస్తున్నాను.

ఆయన పీడితప్రజలైన వ్యవసాయ కార్మికులకు యితర పీడిత ప్రజలకు గత ఇరవై సంవత్సరాలుగా ఎంతో సేవచేశారు. కమ్యూనిస్టుపార్టీ అభివృద్ధికి కృషిచేశారు

ఆయన యింతమిక్కిలి వయస్సులోనే అకాల మరణం పొందడం రాష్ట్రీయ వ్యవసాయ కార్మిక వర్గమందు ఒకగొప్పకార్యకర్తను కోల్పోయి పీడిత ప్రజలు ఒక ప్రముఖ నేతకుని కోల్పోయారు. తెలంగాణాలో తీరని లోటు ఏర్పడినది.

అలాంటి వుత్తమ ప్రజా సేవకుడు, విప్లవకారుడు అకాల మరణము పొందటం ఎంతో దుఃఖకర విషయము. ఆయన మరణం దానికి దిక్కులకు రాష్ట్రీయ వ్యవసాయ కార్మిక సంఘము తరపున సంతాపాన్ని తెలియ జేస్తున్నాను.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సంతాపం

గుంటూరుజిల్లా కమ్యూనిస్ట

13 ఇజ్రాయిల్ విమానాల కూల్చివేత

సూయజ్ పొడవునా పోరాటం

కైరో, జూలై 21

సూయజ్ కాలువ పొడవున జరిగిన పోరాటంలో 13 ఇజ్రాయిల్ విమానాలను కూల్చివేసినట్లు ఈజిప్టు నిన్న ప్రకటించింది.

ఈజిప్టు విమానాలు సూయజ్ కాలువ తూర్పుతీరంలోనున్న ఇజ్రాయిల్ స్థావరాలపై దాడిచేసి రెండు రాకెట్ ప్రయోగ కేంద్రాలను, రెండు రాడార్ స్టేషన్లను ధ్వంసం చేసినట్లు ఈజిప్టు సైనిక ప్రకటన తెలియజేసింది. సినాయ్ ఎడారిలోని ఇజ్రాయిల్ స్థావరాలపై, దారి ఆర్టిలరీ స్థావరాలపై ఈజిప్టు విమానాలు బాంబుల వర్షం కురిపించాయని సైనిక ప్రకటన తెలియజేసింది.

సూయజ్ కాలువప్రాంతంలోనున్న ఈజిప్టు మిసిరి, ఆర్టిలరి స్థావరాలపై ఇజ్రాయిల్ విమానాలు బాంబులు వేసినట్లు ఇజ్రాయిల్ సైనిక ప్రతినిధి తెలియజేశారు.

1967 జూన్ యుద్ధం తరువాత ఈజిప్టు మిసిరికీ స్థావరాలపై ఇజ్రాయిల్ విమానాలు బాంబులు వేయటం ఇదే ప్రథమం.

బి. బి. సి. ఏథెన్సు ప్రకారం యుద్ధ విరమణకు ఇజ్రాయిల్ అంగీకరించిందని సైనిక ప్రతినిధి చెప్పాడు. యుద్ధ విరమణ వస్తుందాన్ని ఈ జిప్టు గౌరవించినట్లయితే తాము అంగీకరించగలమని తాము స్పష్టం చేయటం జరిగిందన్నారు.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం 8.30 గంటలకు యుద్ధవిరమణ ఒప్పందం అమలుకు రావలసివుంది. కాని ఈజిప్టు ఒప్పందాన్ని గౌరవించక పోవటం వల్ల యుద్ధ విరమణ పోరాటం జరుగుతుందని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

భారతీయ కాలమానం ప్రకారం నిన్న సాయంత్రం 9.30 గంటల నుండి యుద్ధ విరమణను పాటించవలసిందిగా ఐ. రా. స. పరిశీలక బృందం యిరు దేశాలకు తిరిగి విజ్ఞప్తి చేసింది.

నిన్నటి పోరాటంలో ఇజ్రాయిల్ విమానాలు ఈజిప్టుకు చెందిన మిసిరీలపై బాంబులు వేశాయి. పిరంగి స్థావరాలపై విమాన విధ్వంసక రాకెట్లపై, మోటారు స్థావరాలపై ఇజ్రాయిల్ విమానాలు దాడి చేశాయని సైనిక ప్రతినిధి తెలియజేశారు.

సూయజ్ కాలువ ఉత్తర భాగంలో నాలుగు ఇజ్రాయిల్ విమానాలను కూల్చివేసినట్లు కైరో చేసిన ఒక ప్రకటనను ఆయన ఖండించారు. మిసిరీ స్థావరాలపైదాడి సందర్భంగా ఇజ్రాయిల్ మీరేజ్ విమానం కూల్చివేయబడి దానే వార్తను కూడా ఖండించారు.

యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఈ జిప్టు ఉల్లంఘించినందువల్ల విమాన దాడి జరుపవలసి వచ్చిందని చెప్పాడు. పోరాటంలో అడుగుపెట్టిన ఇజ్రాయిల్ సైనికులు మరణించారని, అనేక డజన్లమంది ఈజిప్టు సైనికులు మరణించటంగాని గాయపడటంగాని జరిగిందని ఆయన తెలియజేశారు.

1967 జూన్ యుద్ధం తరువాత ఈజిప్టు భూభాగంపై ఇజ్రాయిల్ విమానాలు యింత పెద్దమొత్తున ఎప్పుడూ దాడి చేయలేదు.

టాస్ రేడియో నైరుతిగానున్న ఈజిప్టు దీవిపై ఇజ్రాయిల్ సైనిక దళాలు దాడిచేశాయి. పోరాటం 50 నిమిషాలపాటు జరిగింది. ఇజ్రాయిల్ సైన్యాలు దీని పైనున్న భవనాలపై పిరంగిగుళ్ళను కురిసించాయి. ఆకీవిలోనున్న నాలుగు విమాన విధ్వంసక పిరంగులను, మెషీన్ గన్ స్థావరాలను ధ్వంసం చేశాయి.

భారత సైనికుల ఉపసంహరణకు అభ్యంతరం లేదు

నేపాల్‌కు భారత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 21

నేపాల్ కోరినట్లుగా భారత సైన్యాలను నేపాల్ నుండి ఉపసంహరించడానికి, నేపాల్‌లోని భారత సైనికులు హోదాను మార్చడానికి భారతప్రభుత్వానికి మీ అభ్యంతరం లేదని భారతప్రభుత్వం నేపాల్ అధికారులకు తెలిపింది.

కొన్ని కారింగ్ అటెన్షన్ నోటీసులకు సమాధానంగా ప్రభుత్వం ఉభయ సభలలో నేడు యీ విషయాన్ని ప్రకటించింది.

పొరుగు దేశాలలో ముఖ్యంగా నేపాల్‌తో భారతదేశం సంబంధాలను మెరుగు చేసుకొనేందుకుక్రద్ధాసక్తులనుచూపడంలేదని జన సంఘం చెందిన బలరాజ్ మధోక్ యితర స్వతంత్ర పార్టీ సభ్యులు నేడు ఆరోపించారు.

ఈరెండు దేశాలమధ్య సంబంధాలను చెడగొట్టడానికి మూడవదేశమేదో కోశ్యం చేసుకుంటున్నట్లు వారు అనుమానాన్ని వ్యక్తం చేశారు.

నేపాల్‌తో సంబంధాలను దృఢతరం చేయడానికు భారత్ ఎల్లప్పుడు ప్రయత్నిస్తూనే వున్నదని విదేశాంగమంత్రి శ్రీ దినేస్‌సింగ్ చెప్పారు.

చైనా సైన్యం గూఢాలను చేర్చుకొనే విషయం చైనాపై నేపాల్‌లు తర్కిస్తున్నాయో లేదో తనకు తెలియదని శ్రీ కె. యల్. గుప్తాకు ఆయన చెప్పారు.

నేపాల్‌రాజు తనతో కొన్ని విషయాలు సంభాషించడానికి అంగీకరించలేదనే వార్తలను ఆయన ఖండించారు.

నేపాల్‌లోని కర్నాలి ప్రాజెక్టును భారత్ పరిశీలిస్తున్నదని పరిశీలన అయినపిదప సాయం ఎంతచేసేదీ నిర్ణయించుకుంటుందని ఆయన చెప్పాడు.

నేపాల్‌లోని భారత రాయబారిని వెంటనే నిలిపించాలని జనసంఘం సభ్యుడు శ్రీ పాండే కోపోద్రిక్తంగా చెప్పాడు.

కలుషిత జలాల పరిశుభ్రానికి శాసనం

కలుషితజలాల దర్యాప్తు కమిటీ సిఫార్సు

న్యూఢిల్లీ, జూలై 21

గంగానదినీరు మలినం కావడానికి బలాసినూనె పట్టి కర్మాగారమే ప్రధాన కారణమని కలుషితజలాల దర్యాప్తు కమిటీ భావించినట్లు తెలుస్తోంది.

నలుగురు సభ్యులున్న యీ కమిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ మనోహర్ వర్షాడ్ నాయకత్వం వహించారు.

ఈకమిషన్ తనసిఫారసును కేంద్రపెట్రోలియం రసాయనాల మంత్రి త్రిగుణసేన్‌కు సమర్పించింది.

నదులనీరు విషపూరితం కాకుండా మాచే నిమిత్తం రాష్ట్రకేంద్ర ప్రభుత్వాలు కొన్ని చేయాలనికూడా యీ కమిషన్ 316 పేజీలనివేదికలో సిఫార్సు చేసినట్లు తెలుస్తున్నది.

బ్యాంకుల జాతీయం అమలుకు సత్వర చర్యలు

రిజిస్ట్రేషన్ బ్యాంకుచే

బొంబాయి, జూలై 22

బ్యాంకులజాతీయీకరణవరకాన్ని అమలు పరచేనిమిత్తంరిజిస్ట్రేషన్ బ్యాంకు అనేక చర్యలను తీసుకుంటుంది. దారియం చేయబడిన బ్యాంకులకు సలహాసంఘాలను ఏర్పాటుచేసే నిమిత్తం చర్యలు తీసుకుంటుంది. అర్థికస్థితులోని విచలనం దృష్టిలోనుంచి అవసరమైన చర్యలను తీసుకొనవలసిందిగా జాతీయం చేయబడిన బ్యాంకులను రిజిస్ట్రేషన్ బ్యాంకు కోరింది.

రిజిస్ట్రేషన్ బ్యాంకు డిప్యూటీగవర్నర్ శ్రీ బి. ఎస్. అవార్కర్ జాతీయం చేయబడిన బ్యాంకుల ఉన్నతాధికారులను కలుసుకొని అర్థికస్థితిని గురించి వివరించారు. బ్యాంకుల చైర్మన్లను గాని, చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లను గాని కస్టోడియన్లుగా నియమించటం జరుగుతుందని, వారికి అన్ని అధికారాలను అప్పగించటం జరుగుతుందని ఆయన వారికి తెలియజేశారు.

ఇంతవరకూ మైనారిటీ షేర్హోల్డర్లున్న అధికారాలన్నీ యిప్పుడు వీరికి బదిలీచేయటం జరుగుతుందని చెప్పారు.

విదేశీ బ్యాంకుల జాతీయం

బెంగాల్ ఐక్యసంఘటన డిమాండ్

కలకత్తా, జూలై 22

విదేశీ బ్యాంకులను, జనరల్ ఇన్సూరెన్సు సంస్థలను కూడా జాతీయం చేయాలని వామపక్ష బెంగాల్ ఐక్యసంఘటన నిన్న డిమాండు చేసింది.

దేశంలోని 14 బడా బ్యాంకులను జాతీయం చేయాలన్న కేంద్రప్రభుత్వనిర్ణయం ఎట్లు హర్షాన్ని వ్యక్తపరచింది.

నిన్న జరిగిన అత్యవసర సమావేశంలో ఐక్యసంఘటనపై మెరుపు ఒక తీర్మానాన్ని చేసింది విదేశీ బ్యాంకులు జనరల్ ఇన్సూరెన్సు సంస్థలలోనూ మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థను జాతీయం చేయాలని తీర్మానంలో తెలియజేయబడింది.

జాతీయం చేయబడిన కొన్ని సంస్థల నిర్వహణే ప్రోత్సాహకరంగాలేదు. ప్రజాతంత్ర స్వభావం కల మేనేజిమెంట్లను తయారుచేయాలని, జాతీయం చేయబడిన సంస్థలు ప్రజోపయోగ కార్యక్రమాలకు సహాయపడే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని తీర్మానంలో పేర్కొనటం జరిగింది

బొంబాయిలో

బ్యాంకుల జాతీయం వల్ల బొంబాయిలో, అఖిల భారత ఇన్సూరెన్సు ఉద్యోగుల సంఘం హర్షాన్ని వెల్లడించింది. జనరల్ ఇన్సూరెన్సు సంస్థలను జాతీయం చేయటంలో ఎలాంటి దాస్యం చేయవలదని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేసింది

బ్యాంకులను జాతీయం చేస్తూ ప్రధాన మంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ రండివెర్ అన్నారు.

తక్కిన ఆర్థిక సంస్థలను జాతీయం చేయక పోయినట్లయితే బ్యాంకుల జాతీయకరణ పరకం అసంపూర్తిగా మిగిలిపోతుందన్నారు.

హైదరాబాద్‌లో

బ్యాంకుల డిపాజిటీకరణ పథకాన్ని అమలుపరచటంలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి సంపూర్ణ సహకారాన్ని అందించాలని అఖిలభారత జమీందార్, పురోహిత్ ఆంధ్రప్రదేశ్ విభాగం ప్రభుత్వ విజ్ఞప్తిచేసింది, బ్యాంకులను జాతీయం చేసినందుకు ప్రధానిని అభినందించింది.

తెలంగాణా యస్. డి. పి. ఐ. పార్టీ సమ్మెను విరమించినందుకు హర్షాన్ని వ్యక్తపరచింది. పాఠశాలల హాజరు పెంచటానికి విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

కేంద్ర మంత్రివర్గం నుండి శ్రీ మొరార్జీ దేశాయి తొలగింపు, బ్యాంకులను జాతీయం చేసినందుకు ప్రధానమంత్రిని హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సంఘం కార్యవర్గం అభినందించింది.

ప్రభుత్వపు కార్మిక వర్గాల అభివృద్ధికి ప్రధాని గైకొనే అభివృద్ధికరమైన చర్యలను బ్యాంకు ఉద్యోగులు పూర్తి సహకారాన్ని అందజేయగలరని కార్యవర్గం తెలియజేసింది.

తెలంగాణా ప్రజా సమస్యలను శాంతియుతమైన వాతావరణంలో పరిష్కరించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, రాష్ట్రపతి పాలనను విధించాలని కార్యవర్గం డిమాండ్ చేసింది.

తెలంగాణా ఉద్యమంలో పోలీసులకాల్పుల వల్ల మరణించిన కుటుంబాలకు సహాయం కోసం నిమిత్తం సమ్మెండను విరాళాలు యివ్వాలని విజ్ఞప్తి చేసింది.

బ్యాంకులను జాతీయం చేసినందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని దళిత వర్గాల ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణమూర్తి అభినందించారు.

జైపూర్‌లో ప్రదర్శన

జైపూర్, జూలై 22

బ్యాంకుల జాతీయాన్ని బలపరుస్తూ వందలాది బ్యాంక్ ఉద్యోగులు నిన్న జైపూర్‌లో పెద్ద ప్రదర్శన జరిపారు.

చిన్న బ్యాంకులను, విదేశీ బ్యాంకులను జాతీయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు

రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, బికానీర్, కోటా మొదలైన పట్టణాలలోని బ్యాంకు ఉద్యోగులు ఇలాంటి నిరసనలు జరుపుతూ ప్రదర్శనలు జరిపారు

దారిద్ర్యనిర్మూలనకు యువకుల కృషి

ప్రధాని పిలుపు

న్యూఢిల్లీ, జూలై 21

పేదల సమస్యలను అవగాహన చేసుకుని, వాటి పరిష్కారానికి సహాయపడవలసిందిగా ప్రధాని ఇందిరాగాంధీ నేడు యువకులకు విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి యువజన కార్యక్రమం "యువవాణి"ని ప్రారంభిస్తూ ప్రధాని పై విజ్ఞప్తి చేశారు.

"మనం పేదరికాన్ని నిర్మూలిస్తే, దేశంలోని ప్రధాన సమస్య పరిష్కరించినట్లే"నని ఆమె స్పష్టంచేశారు.

భారత యువకులు దేశాభివృద్ధికి ఎంతగానో సహాయం కారనీ, కాని వారు చెయ్యవలసినది యింకాఎంతోవుందనీ అన్నారు.

యువకులు స్వంత ఆలోచనాశక్తిని అభివృద్ధిపరచుకోవాలనీ, ధైర్యంతో పనులను చెయ్యాలనీ. తప్పులుచేసినప్పటికీ రాలోయే తరాలవారు ఆ తప్పులనుండి అనుభవం గడిస్తారనీ ఆమె చెప్పారు.

ప్రతిచోటా యువకులలో ఏదో కావాలనే తపన, అసంతృప్తి వ్యక్తం అవుతోందనీ. అయితే అది ఏమిటో వారికి తెలియదని అన్నారు. గతంలో యువకులు యీ విధంగానే అవ్యక్తమైన అసంతృప్తి వ్యక్తం చేశారనీ, ఆ భావమే నేటి ప్రభుత్వాన్ని తీర్చిదిద్దిందనీ ఆమె అన్నారు.

జాతీయంచేయబడిన బ్యాంకులలో మామూలు పని

న్యూఢిల్లీ: జూలై 22

జాతీయం చేయబడిన బ్యాంకులన్నీ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు పెద్ద పెద్ద పట్టణాలనుండి ఇక్కడికి అందిన సమాచారం వల్ల తెలుస్తోంది.

ఢిల్లీ, కలకత్తా, మద్రాసు నగరాలలోని బ్రాంచీలన్నింటిలో వ్యాపార లావాదేవీలు ఎలాంటి మార్పులేకుండా కొనసాగాయి.

జాతీయం చేయబడిన బ్యాంకులలో రెండు బ్యాంకుల ప్రధానకార్యాలయాలు మద్రాసులో వున్నాయి వాటిలో అన్ని కార్యకలాపాలు సాధారణంగా జరుగుతున్నాయి.

కొన్ని బ్రాంచీలలో కౌంటర్లకు స్టీట్సు వుంచివెట్టారు.

ప్రధానికి శ్రీ నంబూద్రిపాద్ అభినందనలు

తిరువనంతపురం, జూలై 22

దేశంలోని 14 బడాబ్యాంకులను జాతీయం చేసినందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ అభినందించారు. ప్రధాని సాహసంతో కూడిన నిర్ణయాలను తీసుకున్నారని ఆయన అన్నారు.

ప్రస్తుతం విషమ పరిస్థితిలోనున్న దేశార్థిక వ్యవస్థను కాపాడే నిమిత్తం ప్రధాని ఈ విధంగానే ధైర్యంతో కూడుకొనిన అనేక నిర్ణయాలను తీసుకుంటుందని తానాశిస్తున్నానన్నారు.

సెప్టెంబరులో బ్యాంకు ఆఫీసర్ల సమావేశం

న్యూఢిల్లీ, జూలై 22

జాతీయం చేయబడిన 14 బ్యాంకులకు చెందిన 500 మంది ఆఫీసర్లు బెట్టింగులలో సమావేశమై తమకని పరిస్థితులను గురించి చర్చిస్తారు.

జాతీయం చేయబడిన బ్యాంకులను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి వారు చర్చిస్తారు.

బ్యాంకులను జాతీయం చేసినందుకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని అఖిలభారత బ్యాంకు ఆఫీసర్ల యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ రమేష్‌చక్రవర్తి అభినందించారు.

బ్యాంకుల జాతీయం లక్ష్యాన్ని సాధించాలంటే మొత్తం బ్యాంకులను, విదేశీబ్యాంకులను, కార్పొరేషన్లను జాతీయం చేయాలని ఆయన అన్నారు. ఆర్థిక ఏర్పాట్లు దేశానికి హితకరమని ఆయన తెలియజేశారు.

ప్రజా పాలనిధ్య చట్టం సవరణకు బిల్లు

ఎన్నికల కమిషనర్ చేతయారీ

న్యూఢిల్లీ, జూలై 21

ప్రజాప్రాతినిధ్య చట్టం సవరించే ఒక బిల్లు తయారు చేయడంలో ఎన్నికల ప్రధాన కమిషనర్ నిమగ్నమై వున్నారని శ్రీ సురేంద్రసింగ్ కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. గోవిందమేనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

తప్పుడు సర్టిఫికేట్లిచ్చేవారిని ఎన్నికలలో పోటీచేయకుండా వుండే విధంగా చేయాలనే దాన్ని తీర్పులలో ఇచ్చిన సూచనను కూడా సవరణలో అంశంగా పొందడానికి పరిశీలన జరుగుతున్నది. అయితే ఇకముందు జరిగే వాటికి యీ సవరణలు అమలు జరిస్తాయి.

రాష్ట్రపతి పదవికి పోటీకి శ్రీ దేశ్‌ముఖ్ సంసిద్ధత

న్యూఢిల్లీ, జూలై 20

రాష్ట్రపతి ఎన్నికలో మూడవ అభ్యర్థిగా నిలబడటానికి మాజీ కేంద్రమంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ అంగీకరించినట్లు తెలుస్తున్నది.

బొంబాయిలో నిన్న శ్రీ దేశ్‌ముఖ్‌ని కల్సుకున్న పిదప స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ దండేకర్ నేడు జనసంఘ్. బి. కె. డి. పి. యస్. పి., అకాలీదళ్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

స్వతంత్రపార్టీ అంతకుముందు శ్రీ కోకా సుబ్బారావు, శ్రీ కోండ్రూరు పేర్లను ప్రతిపాదించింది. అయితే వారిద్దరూ నిరాకరించడంతో ఆ ప్రయత్నం విరమించుకొంది

రేపటి ప్రతిపక్ష పార్టీల సమావేశంలో ఏకోన్మత నిర్ణయం కావచ్చునని భావిస్తున్నారు.

దేశ్‌ముఖ్ ప్రకటన

బి. కె. డి. స్వతంత్ర పార్టీలు చేస్తున్న ప్రయత్నంవల్ల మాజీమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ తన సంసిద్ధతను నేడు వ్యక్తం చేశారు.

తన అభ్యర్థిత్వంపై ప్రతిపక్ష పార్టీల నిర్ణయమేమిటో తీసుకున్న తరువాత తన యొక్క అంతిమ నిర్ణయం వుంటుందని ఆయన చెప్పారు.

ప్రతిపక్ష నాయకులతో తరువాతనిధి చర్చలు

మూడవ అభ్యర్థి ఎంపిక విషయమై

న్యూఢిల్లీ, జూలై 21

రాష్ట్రపతి ఎన్నికలో మూడవ అభ్యర్థిని నిలబెట్టే విషయంలో అభిప్రాయ సేకరణ నిమిత్తం తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి వివిధ ప్రతిపక్ష పార్టీల నాయకులతో నేడు ప్రాథమిక సంప్రదింపులు ప్రారంభించారు.

నేటి ఉదయం యిక్కడకు వచ్చిన కరుణానిధి యింతవరకు కమ్యూనిస్టుపార్టీ, ముస్లింలీగ్, స్వతంత్ర రివల్యూషనరీ సోషలిస్టుపార్టీల నాయకులనుకలుసుకున్నారు.

మూడవ అభ్యర్థి విషయంలో అన్ని ప్రతిపక్ష నాయకులు తుది నిర్ణయం లేదు సమావేశమై చేయవలసివుంది. కరుణానిధి యీ సమావేశం ఏర్పాటు చేశారు.

పరిశీలనలోవున్న డాక్టర్ సి. డి. దేశ్‌ముఖ్ పేరుతోపాటు మరొకరి పేరు ఏదైనా వుందా అని అడగ్గా శ్రీ కరుణానిధి అందుకు వ్యతిరేకంగా సమాధానం యిచ్చారు.

ఎవరి పేరునైనా నిర్ణయించేందుకు ముందుగా, ఆ అభ్యర్థిని ఎలిమినేటు విషయంలో ప్రతిపక్ష పార్టీలన్నీ అంగీకారానికి రావాలని కరుణానిధి అన్నారు అందుచేతనే తాను ముందుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

విదేశీ మారక ద్రవ్యం అజమాయిషీపై ప్రభుత్వ వైఫల్యం

అంచనాలకమిటీ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 21

విదేశాలలోని భారతీయులు విదేశీమారక ద్రవ్యాన్ని మార్చుకునేందుకున్న అవ్యవస్థలను తొలగించడంలోనూ విదేశీ మారక ద్రవ్యం నష్టపోవడంతున్న విధానాన్ని నిరోధించేందుకు మార్గాలను కనుగొనేందుకు భారత ప్రభుత్వం విఫలమైనందుకు అంచనాల కమిటీ తీవ్రంగా విమర్శించింది

విదేశీ మారక ద్రవ్య వర్తకాలు అనేకసార్లు మార్పుకుడినప్పటికీ యీ ఉపద్రవం లోపాలను సరిదిద్దడంలో ప్రభుత్వం ఏమీ చేయలేదని యీ కమిటీ తన 87 వ నివేదికలో పేర్కొంది.

ఎక్కువ కంట్రోలును సమర్థవంతం చేయడానికి జరిగే ప్రయత్నాలు జరిగిన ప్రయత్నాలు ఫలప్రదం కానందున కమిటీ విచారాన్ని వెలిబుచ్చింది.

విదేశీ మారకద్రవ్యంలో లోటుపాట్లు జరిగి, దోషం లాంగిపోతుంటే పాకిస్తాన్ ప్రభుత్వం 7 సంవత్సరాల కరిగిపోక విధిస్తున్న దనికమిటీ తెలిపింది. అయితే భారతదేశం అందుకు భిన్నంగా విదేశీ మారక ద్రవ్యం వర్తకాలలో కొద్దిపాటి సవరణలు చేసి ప్రధాన సమస్యలనే వదలివేసిందని నివేదిక తెలిపింది.

రైతులకు సంతోషవార్త

ది 31-7-69 వ తేదీ మధ్యాహ్నం గం॥ 2 లకు కిసాన్ కళా మందిరము (పశ్చిమ గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్, ఏలూరు) లో ఏలూరు, తాడేపల్లిగూడెం, చింతలపూడి తాలూకాలలోని చెఱకు ఉత్పత్తిదార్ల సమావేశము వ్యవసాయ శాఖా మాత్యులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు ప్రారంభించెదరు.

తీపుడోలు ప్రాంతంలో స్థాపించదలచిన సహకార పందదార మిల్లుకు కేంద్ర ప్రభుత్వం (ఢిల్లీ) వారు లైసెన్సు మంజూరు చేస్తూ ది 9-7-1969 వ తేదీని ఉత్తరం వ్రాసినారు అని తెలుపుటకు సంతోషపడుతున్నాం.

ఎకరం 1 కి వెయ్యి రూపాయల చొప్పున 65 లక్షల రూపాయలు షేరు ధనం సేకరించవలసియున్నది. 65 వందల ఎకరాలకు మించి తీసుకొనబడదు. త్వరలో రైతులు వారికి తగిలాది షేరు ధనం ఏలూరు కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులోను, వారి బ్రాంచీలలోను పందదార మిల్లు ఖాతాకు జమకట్టి రశీదులు పొందవచ్చును. షేరు ధనం సేకరించు కార్యక్రమం నిర్వహించుకొనుటకు పై సమావేశమునకు మూడు తాలూకాలలోని చెఱకు ఉత్పత్తిదార్లు హాజరుకాగోరుచున్నాను.

ఇట్లు

ఏలూరు 20-7-69 } కొమ్మారెడ్డి సూర్యనారాయణ, M. P.

Chief Promotor & Person Incharge,
West Godavari Co-op. Sugar Ltd.



బెంగాల్ నుండి ఎన్నికైన రాజ్యసభ సభ్యుల ప్రమాణం

న్యూఢిల్లీ, జూలై 21

బెంగాల్ శాసనసభనుండి రాజ్యసభకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో గెలుపొందిన సభ్యులు నేడు సభలో ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కమ్యూనిస్టుపార్టీ సభ్యులు శ్రీ కె. ఎన్. రాయ్, శ్రీ నిరేన్ ఘోష్, శ్రీ ఎస్. రాంసింగ్ (ఇద్దరు మార్క్సిస్టు), పి. పి. కె. ముఖర్జీ (బంగ్లా కాంగ్రెసు) యస్. యం. చౌధురీ ఫార్వర్డ్ బ్లాక్ (మార్క్సిస్టు)లు వున్నారు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ షోరూములను సందర్శించండి

మీకు కావలసిన అన్ని సోవియట్ ప్రచురణలకు - నవలలు, చిన్నకథలు మార్క్సిస్టు - లెనినిస్టు సాహిత్య గ్రంథములు, చిన్నపిల్లల పుస్తకాలు సామాన్యశాస్త్రపు పుస్తకాలు, సైన్సు, టెక్నాలజీలపై టెక్స్టుబుక్స్ మరియు అనేక ఇతర గ్రంథములు లభించును. పుస్తకములు ఇంగ్లీషులోను మరియు తెలుగులోనూ అన్ని ఇతర భారతీయ భాషలలోను లభించును. అత్యధిక సంఖ్యలో తగ్గింపు చేయబడినవి - తక్కువ ధర. లెనిన్ శతజయంతి సందర్భంగా సోవియట్ ప్రచురణలు అన్నీ ప్రత్యేక తగ్గింపు ధరలకు లభించును.

ఈ సదవకాశాన్ని జారవిడువకండి

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఫీమాంగోర్డ సెంటర్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

ADMARK

ప్రగతి సచిత్ర వార పత్రిక పాఠకులకు

శుభవార్త



(ప్రఖ్యాత సినీ రచయిత)

వచ్చే సంచికనుండే ప్రారంభం!

విశాలాంధ్ర పత్రికా సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ శ్రీ వెంకటేశ్వరరావు చదువు. దేశాయి శ్రీనివాస్ చదువు ఆధ్వర్యంలో విజయవాడ-1.